


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 03 జూన్, 2025 | 16 పేజీలు


## తెలంగాణను ప్రపంచంలో అగ్రగామిగా


# నిలుపుతాం..

- యువత భవిష్యత్తుకు గ్యారంటీ
- మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ప్రభుత్వ సంకల్పం
- రైతు రుణ విముక్తి దేశ చరిత్రలో నిలిచిపోతుంది
- ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం
- కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2లో

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు వాణిజ్య శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని తెలిపారు.

## దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేలా రైజింగ్



- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద
- ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

16లో

## ఐఐటి అడ్వాన్స్డ్ ఫలితాలలో

# "అల్ఫోర్స్" అద్భుత విజయం




2లో

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ఐఐటి అడ్వాన్స్డ్ 2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయ స్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించినట్లుఅల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు.సోమవారం కరీంనగర్ అల్ఫోర్స్ లో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు...




# తెలంగాణను ప్రపంచంలో అగ్రగామిగా నిలుపుతాం

## తెలంగాణను ప్రపంచంలో అగ్రగామిగా నిలుపుతాం
## యువత భవిష్యత్తుకు గ్యారంటీ
## మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ప్రభుత్వ సంకల్పం
## రైతు రుణ విముక్తి దేశ చరిత్రలో నిలిచిపోతుంది
## ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం
## కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు వాణిజ్య శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని తెలిపారు.అందులో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని వివరించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందని, ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందన్నారు.సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందని, అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారని, శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.అందులో 150 బస్సులు ఇప్పటికే అందజేశామని తెలిపారు. దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేశామని, 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేస్తున్నామని అన్నారు.

గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నామని, సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని అన్నారు. పేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నామని వివరించారు. సంక్షేమంతోపాటు సామాజిక న్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోందని, దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలని, వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నామని అన్నారు. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టామని, 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టి 58 పాఠశాలల నిర్మాణం చేపట్టామని వివరిం చారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమిషన్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రం లో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మా ణం చేపడుతున్నామని, రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే గృహ నిర్మాణాలు ప్రారంభించామని, నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నామని వివరించారు.

**విశ్వ వేదికపై తెలంగాణ**

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని, అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించామని తెలిపారు. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించామని,ఎఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించామన్నారు.

**కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ పథకాలు:** కరీంనగర్ జిల్లాలోని 7 వేల 626 స్వయం సహాయక సంఘాలకు 785.66 కోట్ల ఋణాలను మంజూరు చేశామని, 7 వేల 999 మంది మహిళలకు 66 కోట్ల 18 లక్షల రూపాయల స్త్రీనిధి ఋణాలను ఇచ్చామని, తద్వారా మహిళలు క్యాంటీన్లు, స్వగృహ ఫుడ్స్, డెయిరీ యూనిట్లు, కోళ్ళ పెంపకం వంటివి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఈ యాసంగిలో స్వయం సహాయక సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి 156 కోట్ల విలువైన 6 లక్షల 72 వేల 684 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించామన్నారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 4 కోట్ల 30 లక్షల 64 వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, తద్వారా మహిళలకు 158 కోట్ల 58 లక్షల రూపాయల లబ్ధి చేకూరిందని అన్నారు. జిల్లాలో ఒక లక్షా 56 వేల 83 మంది లబ్దిదారులకు 5 లక్షల 32 వేల 66 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేశామని, వాటి విలువ 16 కోట్ల 44 లక్షల రూపాయలు కాగా ఈ సొమ్మును గ్యాస్ కంపెనీలకు ప్రభుత్వం చెల్లించిందనాన్నరు. జిల్లాలో డీఎస్సీ ద్వారా 221 మంది టీచర్ పోస్టులకు ఎంపికయ్యారని, దీంతో పాటు టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా నిర్వహించిన వివిధ రకాల పోటీ పరీక్షలకు మన జిల్లా నుండి చాలా మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఇటీవల 172 మంది గ్రామ పాలన అధికారుల ఎంపికకు రాత పరీక్ష నిర్వహించామని, ఎస్టీ, ఎస్సీ, బీసి మరియు మైనారిటీ స్టడీ సర్కిళ్ల ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు కావాల్సిన పుస్తకాలను ఉచితంగా అందిస్తూ, నిపుణులైన అధ్యాపక బృందంచే ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో జిల్లాలోని మానకొండూర్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను స్థాపిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 273 మంది యువతను లైసెన్స్ డ్ సర్వేయర్లుగా ఎంపిక చేసి నిపుణులచే శిక్షణ ఇవ్వడం ఇస్తున్నామని వివరించారు. జిల్లాలో రైతు ఋణ మాఫీ పథకం కింద మొత్తం 77 వేల 726 మంది రైతులకు 605 కోట్ల 71 లక్షల రూపాయల ఋణాలు మాఫీ చేశామని, రైతు భరోసా పథకం ద్వారా 202425 యాసంగి సీజన్ కు గాను ఒక లక్ష 65 వేల 850 మంది రైతులకు 132.13 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఈ వానాకాలం వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు 26 వేల 957 మెట్రిక్ టన్నులు కాగా 30 వేల 403 మెట్రిక్ టన్నుల నిల్వలను రైతులకు అందుబాటులో ఉంచామని తెలిపారు. భూ భారతిని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ఇందులో భాగంగా జిల్లాలోని సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఆ మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు పూర్తి చేశామన్నారు.భూ సమస్యలున్న 1,798 మంది రైతుల నుండి ఆర్జీలు స్వీకరించి, భూ భారతి పోర్టల్ ద్వారా ధరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగంగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 328 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 8 వేల 683 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం విక్రయించిన 51 వేల 965 మంది రైతులకు 716.12 కోట్ల రూపాయలను నేరుగా రైతు ఖాతాలో జమ చేశామని అన్నారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో చేసుకున్న ధరఖాస్తులను అధికారులు పారదర్శకంగా పరిశీలించి నూతన రేషన్ కార్డులను జారీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. రేషన్ కార్డులో కొత్తగా పేర్ల నమోదుకు 41 వేల 985 ధరఖాస్తులు రాగా కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో నమోదు చేసి బియ్యం సరఫరా చేస్తున్నామని వివరించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 77 వేల 83 మంది ధరఖాస్తు చేసుకున్నారని, ఇందులో జిల్లాకు మొదటి దఫా 11 వేల 575 ఇండ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో 7 వేల 843 మందికి 22 కోట్ల 33 లక్షల విలువ చేసే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించిందని తెలిపారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేశామని, తద్వారా జిల్లాలో ఒక లక్షా 64 వేల 519 విద్యుత్ సర్వీసులకు గాను 74 కోట్ల 35 లక్షల 58 వేల 159 రూపాయలను సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. ప్రసంగానికి ముందు మంత్రి శ్రీధర్ బాబు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు. కరీంనగర్ బాలభవన్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు మెడల్స్ ప్రదానం చేశారు. దివ్యాంగుల ఆర్థిక సాధికారతకు స్వయం ఉపాధి నిమిత్తం ఐదుగురికి రూ. 50 వేలు చొప్పున మంజూరు ఉత్తర్వులు అందజేశారు. మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించిన చెక్కును లబ్దిదారులకు అందజేశారు. అనంతరం పలు శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పనితీరును వివరించే స్టాళ్లను మంత్రి సందర్శించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు...




## ఐఐటి అడ్వాన్స్డ్ ఫలితాలలో
# "అల్ఫోర్స్" అద్భుత విజయం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఐఐటి అడ్వాన్స్డ 2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించినట్లుఅల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు.సోమవారం కరీంనగర్ అల్ఫోర్స్ లో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు... అందులోఅజ్మీరాపురుషోత్తం నాయక్ 166వ ర్యాంకు సాదించగా, పి.ఎన్. సాయిధృవ 557, ఎన్. అనిరుద్సాయి 657, బి. అదిత్యా 945,బి.చైత్రవ్ రాజు 1640, ఇ. శశిలాల్ 1899, కె. విరేంద్రప్రసాద్ 2120, డి. కార్తిక్ 2150, ఎస్. విఘ్నేష్ 2293,డి. అభిరామ్ 2349, ఎ. శశిప్రితమ్ 2463, ఇ. అంకిత్సాయి 2613, మహ్మద్బులాక్ 2766, డి. విశాల్ 2917 ర్యాంకులు సాదించి "అల్ఫోర్స్" ఖ్యాతిని మరింత పెంచారని ఆయన తెలిపారు.1,000 లోపు 4 మంది విద్యార్థులు,2,000 లోపు 11 మంది విద్యార్థులు,3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషమన్నారు.పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయన్నారు. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిలలో సీట్లు సాదించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు.నీట్,ఎమ్సెట్లలో కూడా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణించారనీ అన్నారు.ఐఐటి2025 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ అణిముత్యాలను,వారి తల్లిదండ్రులను మన:స్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని చెప్పారు. ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. సోమవారం కరీంనగర్జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ౖ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ౖ ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా మునిసిపల్, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ సువార్త, అసిస్టెంట్ కమిషనర్ వేణు, మెప్మా పీడీ వేణుమాధవ్ పాల్గొన్నారు.



# మూడు కోడెల మరణం, మరో ఆరు కోడెలు పరిస్థితి విషమం

**-జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి**

**-గోశాలలో ప్రస్తుతం 16 కోడెలకు అనారోగ్యం**

**-అకాల వర్షాలు, అనారోగ్య పరిస్థితుల కారణంగా కోడెలు మృత్యువాత**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



తిప్పాపూర్ లోనే గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న మరో 3 కోడెలు మరణించాయని, 6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదట 8 కోడెలు మరణించగా జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై 5 వెటర్నరీ డాక్టర్లతో కూడిన 12 మంది వైద్య బృందం ఏర్పాటు చేసి గోశాలలోని పశువులను పరిశీలించడం జరిగింది. రెండవ రోజు అనారోగ్య కార ణంతో మరో 5 కోడెలు మరణించాయి. అనారోగ్యం పాలైన 20 పశువులను ప్రత్యేకంగా చికిత్స అందించి వాటిలో 16 పశువుల ప్రాణాలు రక్షి ంచామని, రెండవ రోజు మరో 4 కోడెలు మరణించాయని అన్నారు. ఆదివారం సాయంత్రం నుండి సోమవారం వరకు మరో 3 కోడేలు మరణించాయని, గోశాలలో ఉన్న 1300 పశువులలో మరో 4 కోడెలు అనారోగ్యం పాలయ్యాయని, ప్రస్తుతం మొత్తం 16 పశువులు అనారోగ్యంతో బాధపడుతున్నాయని, వీటిలో 6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని, వీటిని బ్రతికించేందుకు వెటర్నరీ డాక్టర్లు తీవ్రంగా కృషి చేస్తున్నారని, అవసరమైన ఫ్లుయిడ్స్, మందులు అందిస్తున్నారని, వైద్యులు అందించే చికిత్సకు ఆ కోడెలు స్పందించడం లేదని తెలిపారు. గోశాలలో మొత్తం 20 కోడెలు అనారోగ్య పరిస్థితులతో మరణించాయని, ప్రస్తుతం 16 కోడెల అనా రోగ్యంతో ఉన్నాయని, 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారని , మిగిలిన కోడెలు ఆరోగ్యంగా ఉన్నాయని అన్నారు. పచ్చగడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, నేటి నుంచి రెగ్యులర్ గా రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. సామాజిక మాధ్య మాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను రాజన్న స్వామి భక్తులు నమ్మవద్దని, కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆపకుండా




## దేవుని తండాలో దారుణ హత్య

**-తండ్రిని కారుతో ఢీకొట్టి చంపిన తనయుడు**

**-వారం రోజుల్లో చందుర్తి మండలంలో రెండవ హత్య**

చందుర్తి మే 2 ప్రభాతవార్త:





చందుర్తి మండలం సనుగుల అనుబంధ గ్రామం దేవుని తండా గ్రామంలో సోమవారం సాయం త్రం దారుణ హత్య జరి గింది, గ్రామానికి చెందిన జాటోత్ తిరుపతి (40) అనే వ్యక్తిని తన యుడు రాజేష్ కారుతో ఢీ కొట్టి దారుణంగా హత్య చేశాడు, తిరుపతి మద్యానికి బానిసై ఇంట్లో గొడవలు చేస్తున్నాడని ఉద్దేశంతో తనయుడు హత్య చేసినట్లు గ్రామస్తులు తెలిపారు, సోమవారం మధ్యాహ్నం తిరుపతికి భార్య అమీన మధ్య ఘర్షణ జరగగా గొడవ విషయాన్ని కుమారుడికి తెలపడంతో రాజేష్ జోక్యం చేసుకొని కారుతో ఢీకొట్టగా తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉండగా, తీవ్రంగా గాయపడ్డ తిరుపతిని 108 అంబులెన్సులో ఆస్పత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు, తిరుపతిపై చందుర్తిలో మూడు కేసులు నమోదయి ఉన్నాయి, తిరుపతి హార్వెస్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, సంఘటన స్థలాన్ని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య సందర్శించి హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు, శవాన్ని పోస్టుమార్టం కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజయ్య తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చందుర్తి జూన్ 2 : ప్రభాతవార్త:



చందుర్తి మండలం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపిడివో ప్రదీప్ కుమార్, ఎస్సై అంజయ్య. సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పోన్నాల శ్రీనివాసరావు, ఏపీఎం రజిత, మాజి. జడ్పిటిసి సభ్యుడు నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య నాయకులు చిలుక పెంటయ్య, మరాఠి మల్లీక్, దుమ్మ అంజయ్య, బత్తుల కమలాకర్, మ్యాకల గణేష్, బోజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, పోంచేట్టి రాఖేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.

## నేటి నుండి చందుర్తి మండలంలో రెవెన్యూ సదస్సులు

చందుర్తి, జూన్ 2 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో మంగళవారం మూడవ తేదీ నుండి 13 తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో భూభారతి రెవె న్యూ సదస్సులను నిర్వహి స్తున్న ట్లు చందుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు, ఈ నెల 3న అనం తపల్లి, తిమ్మాపూర్, 4 న మూడపల్లి, ఆసిరెడ్డిపల్లి, 5న నర్సింగాపూర్ లింగంపేట, 6 న మర్రి గడ్డ, జోగాపూర్ 9న బండపల్లి, సనుగుల 10న కిష్టంపేట, రామారావు పల్లి, 11 న చందుర్తి, ఎనగల్, 12న చందుర్తి, మల్యాల, 13న రామన్నపేట, కట్ట లింగంపేట, కొత్తపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు. మండలంలో తాసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు,

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం రోజున జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కిరణ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిని జ్యోతి, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వంశీ, వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు మేన్నేని రాజనర్సింగారావు, పశువైద్య శాఖ కార్యాలయంలో వైద్యాధికారి రాకేష్, మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు చిలువేరు నారాయణ గౌడ్, వివిధ పార్టీల అధ్యక్షులు జాతీయ జెండా ఎగరవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూన్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసి ల్దార్ రవీందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బుర్ర రాములు గౌడ్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మహేందర్, ఆర్ ఐ లు శ్రీనివాస్ ,జమున, రెవిన్యూ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా జూలపల్లి గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న బాణయ్య భార్య ఇటీవలే మృతి చెందగా నేనున్న స్వచ్ఛంద సేవా సంస్థ సహాయ బృందం సభ్యులు 3000/ రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోక రవీందర్ రెడ్డి, బండి రాజిరెడ్డి, పొలగాని సతీష్, మేర శ్రీనివాస్, వంగపల్లి వెంకటరమణ, ఎండి. తాజ్, మల్లేత్తు ల నరసయ్య, ఎండి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల నిర్వహణపై అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఏర్పాటుచేసిన భూభారతి పై గొల్లపల్లి మండలం లో రెవెన్యూ సదస్సులు ఈనెల మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనుండగా రెవెన్యూ సదస్సుల నిర్వహణపై గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, రేషన్ డీలర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భూ సంబంధిత సమస్యలపై వచ్చే రైతులు తమ సమస్యలను రాసి ఇచ్చేందుకు వీలుగా గ్రామపంచాయతీలలో దరఖాస్తులను ముందుగానే గ్రామపంచాయతీలో రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు కు ఒక రోజు ముందుగా గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని పంచాయతీ కార్యదర్శులను తాహసిల్దార్ వరందన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సామరాంరెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి, అర్ ఐ లు జీవన్, అనూష, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నర్సాపురం రవీందర్, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు




# తెలంగాణ జాతిపిత ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజీ ని తెలంగాణ జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పెడరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమం లో భాగంగా ఈ రోజు కోరుట్ల పద్మశాలి సంఘం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్ లు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పత్రిక పోరాట యోధుడు, జాతీయ ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నాయకులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించిన నాయకులు, స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ గారిని తెలంగాణ జాతిపితగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి జిల్లా ధనుంజయ్, రాష్ట్ర నాయకులు గడ్డం మధు, తాజా మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, ఆడెపుమధు, జిందం లక్ష్మీనారాయణ, పెండెం గణేష్, పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు కటుకం వినయ్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందే రాజ్ కుమార్, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, బండి సురేష్, పద్మశాలి సంఘం డైరెక్టర్, ఎక్కలుదేవి రాంచంద్రం, చెన్న శ్రీనివాస్, వృద్ధుల



సంఘం అధ్యక్షులు ఎక్కలుదేవి గంగాధర్,సీనియర్ నాయకులు రుద్ర సుధాకర్, ఆడెపు నరేష్, యువత మాజీ అధ్యక్షులు ఎక్కలుదేవి నవీన్, కస్తూరి జ్ఞానేశ్వర్, ఎంబేరి సత్యం, వేంకటేశ్వర దేవస్థానం డైరెక్టర్ కటుకం దివాకర్, గడ్డం రాజేంద్రప్రసాద్, మాసం శంకర్, కట్కం ప్రభు, ఎక్కల్ దేవి శ్రీధర్, తడుక రాజు, గుంటుక ప్రశాంత్, చింతగింది గోపాల్,బాసం రాజు , పద్మశాలి సంఘ నాయకులు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వర్సిటీ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన 3 నుండి 5 అభ్యుదయ రైతులకు అందచేసారు ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకు తక్కువ ధరకే అందజేయాలి అనేది ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రానున్న 23 సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయం ఈ కార్యక్రమం జూన్ 2న సిఎం. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అలానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ



జిల్లా కేంద్రాలలో కలెక్టర్ శాసనసభ్యుల చేతుల మీదుగా రైతులకు అందచేయబడుతుంది అని 03/06/2025న ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం పై సమావేశం రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా జరగనున్నది ఈ సమావేశానికి వ్యవసాయ సహకార శాఖ మంత్రివర్యులు వ్యవసాయ శాఖ డైరెక్టర్ వ్యవసాయ ముఖ్య కార్యదర్శి వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరై ఈ కార్యక్రమం గురించి వివరంగా వివరించనున్నారు ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తప్పనిసరిగా హాజరు కావలసి ఉంటుందన్నారుసమ్మేళన అనంతరం ఎంపిక చేసిన రైతులకు మినికిట్లు పంపిణీ చేస్తారు అని ప్రతి మినికిట్ ధర 50 రూపాయలు అని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు

# అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో అమరవీరుల పార్క్ లో అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి అనంతరం జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి,జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ 294 స్వయం శక్తి సంఘాలకు 30 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందజేశారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా కు 4 కోట్ల 40 లక్షల రుణాలు అందజేశారు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పోలాస ఆద్వర్యం లో రైతులకు విత్తనాలు అందజేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కళాకారులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత అర్ డి వో మధుసూదన్, డిఎస్పీ రఘు చందర్ కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం ,జిల్లా అధికారులు ,మాజీ ప్రజాప్రతినిధులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ లో సత్తా చాటిన విద్యార్థిని

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన చిట్యాల స్ఫూర్తి అనే విద్యార్థిని జేఈఈ లో సత్తా చాటి టాపర్ గా నిలిచించి. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో జేఈఈ అడ్వాన్స్ లో 2270 ర్యాంక్, జేఈఈ మెయిన్స్ లో 89.10, ఎంసెట్ లో 6151 ర్యాంక్ తో ఒకేసారి మూడు సెట్లలో విన్నర్ గా నిలిచింది. ప్రతిరోజు నిరంతర సాధన 12 గంటల నుండి 14 గంటలు పడిన కస్టా నికి ఫలితమే ఈ ర్యాంకులని, అమ్మ నాన్న ప్రోత్సాహం తో కల నెరవేరిందని విద్యార్థిని తెలిపింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు గ్రామస్థులు విద్యార్థినిని అభినందించారు.

# రైతుల ఆర్థిక అభ్యున్నతికి సహకార సంఘాల లక్ష్యం!!

## కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్

కొనరావుపేట జూన్2ప్ర తుల ఆర్థిక అభ్యున్నతికి సహకార సంఘాల లక్ష ్యం చేస్తున్నాయని కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు. కోనరావుపేట సింగిల్ విండో సహకార సంఘం ద్వారా కర్షక మిత్ర పథకంలో భాగంగా 29 లక్షల ఎల్.టి. లోన్లు మంజూరు కాగా 5 గురు రైతులకు సోమవారం సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయనికి, పశువుల కొనుగోలుకు ఋణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు.ఋణాలను మంజూరు చేసిన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కే. రవీందర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని, ఋణమాపీ,పంట కొనుగోలు ద్వారా రైతులకు మేలు జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూమిరెడ్డి, డైరెక్టర్ రమేష్ రెడ్డి, సీఈవో కేశవులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు


కొనరావుపేట జూన్2 ప్రబాత వార్త



త్తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోనరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో జాతీయ జెండా ఎగరవేసి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్ధార్ వరలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంఈఓ మురళీ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిజామాబాద్ వద్ద చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కోనరావుపేట ,కొలనూర్ సహకార సంఘాల కార్యాలయంల వద్ద సింగిల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య యాదవ్,సంకినేని రామ్మోహన్ రావు , బీఆర్ఎస్ మండల కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య, మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, వివిధ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాని ఎగరవేశారు.

# ..ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

చందుర్తి,జూన్ 2 ప్రభాతవార్త :



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ జడ్పిటిసి సభ్యుడు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో సోమవారం 10 ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జోగాపూర్ గ్రామంలో నిరుపేదలకు 40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు మ్యాకల గణేష్, నాగం రాజమల్లయ్య, గంట మల్లేశం, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బండపల్లిలో ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ

చందుర్తి మే 2 ప్రభాతవార్త



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం భూమి పూజ చేశారు, గ్రామానికి 37 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇందులో 15 గృహాలకు సోమవారం భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు కటకం మల్లేశం, ముస్కు పద్మ మల్లారెడ్డి, ఎండి అజీమ్, తీపి రెడ్డి కరుణాకర్ రెడ్డి, ఏనుగుల లచ్చిరెడ్డి, లింగంపల్లి బాబు, పల్లపు ఇసాక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నాడి వినోద, గడ్డం నికిత, అక్కనపెల్లి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసి యేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమ వారం తెలంగాణ అవతరణ దినోత్సవం సంబ రాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆవరణలో ఆవిష్కరిం చారు.అనంతరం తెలంగాణ ఉద్యమం లో ఉద్య మించిన టీ ఉద్యోగుల జేఏసి జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, కో చైర్మన్ ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్,పెన్షనర్స్ జిల్లా అధ్య క్షుడు హరి ఆశోక్ కుమార్,నాల్గవ తరగతి ఉద్యో గుల జిల్లా అధ్యక్షురాలు కే.అరుణ,సీనియర్ సిట ీజేన్స్ సెక్షన్ అసిస్టెంట్ పద్మజ, రిటైర్డ్ తహాశీల్దార్ పి.హన్మంత రెడ్డి,సిటీజేన్స్ నేతలు అత్తినేని రాజ మల్లయ్య,కేసెట్టి ప్రసాద్, ఆలిశెట్టి నారాయణ,నాయిని సంజీవ రావు,నీలగిరిజగదీశ్వర్ రావు,మేరుగు సత్యనారాయణ, ఎం.డి.యాకూబ్,నక్క ఇంద్రయ్య,దేవేందర్ రావు,రాపర్తి రాజేశం, వీరారెడ్డి,గంగం జలజ,లతో సహా 16 మందిని ఆర్డీవో పి.మధుసూదన్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.అనంతరంహరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1969 లో తాను జగిత్యాల డివిజన్ తెలంగాణ విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా ఉద్యమాన్ని ఉధృతం చేశామన్నారు.ఎన్నో సార్లు అరెస్ట్ ,జైలు కు గురయ్యామన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ పై తెలంగాణ జెండా ఆవిష్కరించిన క్రమంలో పోలీసుల లాఠీ దెబ్బలకు గురై 15 రోజులు ఆస్పత్రి పాలయ్యామని,వారం రోజులు జైలు శిక్షకు గురయ్యామని,తొలి,మలి దశ ఉద్యమాల్లో ట్రెసా జగిత్యాల డివిజన్ అధ్యక్షుడుగా,ఎం.డి.వకీల్ కార్యదర్శి గా డివిజన్ వ్యాప్తంగా పలు ఉద్యమాల్లో పాల్గొన్నామని,కోరుట్ల నియోజకవర్గములో 42 రోజుల సమ్మె లో చిరుద్యోగులకు అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రూ.6 లక్షలు ఇవ్వగా ఎం.డి.వకీల్,టీ ఎన్జీఓ అధ్యక్షుడు హన్మంతరెడ్డిల సహకారంతో అందజేశామని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో ఉద్యోగుల గౌరవ అధ్యక్షుడుగా ఉన్న నా ఇంటిపై పోలీసులు అర్ధరాత్రి దాడి చేసి అక్రమంగా అరెస్ట్ చేసి ఒక రోజు స్టేషన్ లో ఉంచి బైన్డ్ ఓవర్ చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ సంబరాల్లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు పి.సి హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కె.సత్యనారాయణ,నాయకులు కొక్కుల నారాయణ,నక్క ఇంద్రయ్య,జిల్లా,డివిజన్,వివిధ మండల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు , సిబ్బందికి తెలం గాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయి లో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పాం జలితో నివాళులు ఘటించారుఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పిలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, కృష్ణరెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## జడ్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కలెక్టర్ క్యాంపు కార్యాల యంతో పాటు జిల్లా పరిషత్ కార్యాల యంలో సోమవారం జాతీయ జెండా ఆవి ష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాల యంలో ప్రత్యేక అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జె డ్పి సిఓ గౌతమ్ రెడ్డి డిప్యూటీ జెడ్పి సిఓ నరేష్ జిల్లా పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ ప్రవేశ ఫలితాల జాబితా విడుదల

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి గ్రామంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నందు ఆరవ తరగతి ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు బ్యాక్ లాక్ సీట్ల కొరకు పదవ తరగతి మార్కులు ఆధారంగా ఎంపికైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థుల జాబితా వివరాలు పాఠశాల నోటీసు బోర్డు యందు అందు బాటులో ఉంచారు 6 నుండి 10 వ తరగతికి ఎంపికైన విద్యార్థులు సంబం ధించిన డాక్యుమెంట్స్ స్టూడెంట్ ఆధార్ మదర్ ఆధార్ క్యాస్ట్ సర్టిఫికెట్ ఓసి వర్గానికి చెందిన వారైతే ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో సర్టిఫికెట్ జిరాక్స్ తోపాటు టి సి ఒరిజినల్ కలిగి ఉండాలని ఇంటర్ మొదటి సంవత్సరం కి ఎంపికైన విద్యార్థులు పై తెలిపిన డాక్యుమెంట్స్ తో పాటు పదవ తరగతి మార్కుల మెమోను జతపరిచి వారం రోజుల లోపు పాఠశాలలో సమర్పించి సీటుని పొందగలరని పాఠశాల ప్రిన్సిపల్ సరిత దేవి తెలిపారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో సోమవారం రోజున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిత్య జనగణమన వారి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జెండా ఎగరవేసి జాతీయ గీతాలపన పాడారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్ నిత్య జనగణమన నిర్వాహకులు మల్లేశం మార్సిటి సూర్య ప్రకాష్ పరమళ్ళ మల్లేశం లక్కం సంజీవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేష చలపతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు శ్రీధర్ రాజసాగర్ శ్రీనివాస్ గణేష్ సుధాకర్ గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## ఆంజనేయస్వామి పునః ప్రతిష్టాపన మహోత్సవం

బీర్పూర్-ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో శ్రీ దాసాంజనేయస్వామి దేవాలయం లో ఆంజనేయ స్వామి పునః ప్రతిష్టాపన మహోత్సవం 3 నుండి 5వ వరకు నిర్వహిస్తున్నట్టు గ్రామస్తులు శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం 3 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించి 5వ తేదీ గురువారం రోజున ఉదయం 6:30 నిమిషాలకు ఆంజనేయస్వామి యంత్ర ప్రతిష్ట మహా పూర్ణహ్రుతి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగునని మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. జగిత్యాల జిల్లా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో స్వామివారి ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కాగలరని ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామానికి శ్రీ దాస్ ఆంజనేయ స్వామి దేవాలయం తరఫున ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయానికి తాళ్ల ధర్మారం గ్రామ ప్రజలు చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో దాతలు సహకరించాలని వారందరికీ పేరుపేరునా ధన్యవాదములు అని ఇంకా ఎవరైనా దాతలు ఆలయ ప్రతిష్ట మహోత్సవనికీ ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలనుకునేవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించగలరని తెలియజేశారు.

## టిఎన్జివో భవన్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల టిఎన్జివో జిల్లా శాఖ కార్యాలయం లో టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్య క్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులందరిని కలుపుకొని టిఎన్జీఓ సంఘం ఎన్నో కార్యక్రమాలు చేసిందని, తెలంగాణ పోరాట యోధులను, అమరవీరుల త్యాగాలను స్మ రించుకొని, జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులందరికి తెలం గాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, నాయ కులు మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, మమత, శైలజ, సుగుణా కర్, మధుకర్, రాజేశం, రాజేందర్, శ్రీనివాస్, చరణ్, హన్మంత రెడ్డి, విశ్వ నాథం, ప్రకాష్, యాకూబ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షు రాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పొలాస పశువైద్య ఉపకేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాసలోని పశువైద్య ఉప కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజున ఉన్నత అధికారులు ఆధ్వ ర్యంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణ చందర్రావు ఘనం గా జెండా ఆవిష్కరిం చారు. ఈ కార్య క్రమంలో పలువురు పాల్గొ న్నారు.



# గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

### మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా

మెట్ పల్లి,ప్రభాతవార్త:

వర్షాకాలం ఆరంభమైన మొదటలో గొర్రెలకు, మేకలకు ప్రాణాంతకమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున,వాటికి వ్యాది నిరోధక టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా పటేల్ అన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో గొర్రెలు,మేకలకు ఎంటెరోటాక్సే మియా/చిటుక వ్యాధి నివారణ టీకాలు సోమవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో వేయడం జరిగిందని పశువైద్యాధికారి మనీషా తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్లాస్ట్రీడియం పేర్ఫిరినిజెన్స్( టైప్ డి) అను బ్యాక్టీరియా వలన గొర్రెలు,మేకల్లో వచ్చే అతి తీవ్రమైన ప్రాణాంతకమైన చిటుకు వ్యాధి అని,ఇది జీర్ణవ్యవస్థలో ఉండే ఒక సాధారణ బ్యాక్టీరియ,ఈవ్యాధి ఎక్కువగా సంవత్సరం లోపు గొర్రెలలో సోకుతుందని, వర్షాకాలం ప్రారంభంలో వచ్చే లేత/పసక గడ్డిని (ఫైబర్ తక్కువ ఉన్న గడ్డి )గొర్రెలు ఎక్కువ మేయడం వల్ల ప్రేగులలో ఆహారం జీర్ణం కాక అలాగే వుండిపోవడం వల్ల ఈ బ్యాక్టీరియా ఎప్సిలాన్ అనే విషాన్ని ఉత్పత్తి చేసి రక్తం నుండి మెదడు కి చేరడం ద్వారా గొర్రెలు మృత్యువాత పడతాయని తెలిపారు. వ్యాధి సోకిన గొర్రెలో ఏ లక్షణాలు కనపడకుండా ఉన్నట్టుండి చిటికెలో చనిపోవడం జరుగు తుందని,కొన్ని సందర్భాలలో మరణించే ముందు వ్యాధి సోకిన గొర్రెలలో విరేచనాలు,కండరాలు కొట్టుకోవడం,అధిక శ్వాసకోశ ఇబ్బందులు కోమ వంటి లక్షణాలు వుండి ఒక గంట వ్యవధిలోనే గొర్రెలు చనిపోతాయన్నారు.గొర్రెల కాపరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..



1.గొర్రెలకు ఎక్కువ పచ్చిగడ్డి మేయకుండా 25!! పొట్ట ఖాళీగా ఉండేలా చూడాలి.2 పచ్చిగడ్డితో పాటు ఎండుగడ్డి అనగా పీచుపదార్థం ఎక్కువ ఉన్న వాటిని మేపడం ద్వారా ఈ వ్యాధి భారిన పడకుండా కాపాడుకోవచ్చు. 3.సంవత్సరం వయసున్న జీవాలను ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వ్యాధి సీజన్ ప్రారంభానికి 14 రోజుల ముందు గొర్రెలకు ఎంటెరోటాక్సే మియా వ్యాక్సిన్ వేయించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చున్నారు.4.అలాగే ఆ ప్రాంతంలో వ్యాధి తీవ్రతని బట్టి ప్రతి 4 నెలలకు ఒకసారి టీకాలు వేయిస్తే కూడా వ్యాధి భారీన పడకుండా కాపాడవచ్చు.ఈ టీకాలు ప్రభుత్వం మరియు మార్కెట్లో కూడా రైతులకు అందుబాటులో ఉంటాయని, గొర్రెల కాపరులు తప్పకుండా ఈ టీకాలు వేయంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రమ, పశువైద్య సిబ్బంది,చిరంజన్, దిలీప్,మోహన్,తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేసిన పూర్వ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని వర్షకొండ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశా లకు అదే గ్రామంలో చదువుకున్న 2005-06 పూర్వ విద్యార్థులు 16 వేల రూపాయల విలువగల సిసి కెమెరాలు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అచ్చ విజయభాస్కర్ కు గ్రామస్తుల సమక్షంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అచ్చ విజయభాస్కర్, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతుల తుకారం, మాజీ ఎంపీటీసీ వెంకట్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, నర్సయ్య , మీరా గంగాధర్, పర్రె రమేష్, గుజ్జరి గణేష్, సల్వల శంకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ నాయకుల ఆధ్వర్యంలో మురికి కాలువకు మరమ్మతులు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని కొత్త బస్టాండ్ బస్సులు బయటకు వెళ్లే ప్రాంతంలో ప్రమాదకరమైన మురికి కాలువ గత ప్రభుత్వం డ్రైనేజీలను నిర్వహించి కొంత భాగాన్ని 10 సంవత్సరాలుగా అలాగే వదిలేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిసి,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వడి నర్సింగరావు ఆదేశాలతో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో సోమవారం మురికి కాల్వకు మరమ్మతులు చేయించి, ప్రమాదాలకు నివారణ చర్యలు తీసుకున్నారు.ఈపరిష్కారంతో యాత్రికులు, ప్రయాణికులు, సంతోషం వ్యక్తం చేశారు.కాగా మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి మరమ్మత్తు పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి డివిజన్ పరిధిలోని మెటుపల్లి, మల్లాపూర్,ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీలకతీతంగా సోమవారం ఘనంగా నిర్వహించారు.మెటుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జాతీయ జెండా ఎగురవేశారు.అలాగే కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కూన గోవర్ధన్,కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకయ్య,కొమిరెడ్డి రాములు నివాసంలో కొమిరెడ్డి విజయ్ ఆజాద్,తెలంగాణ సీనియర్ సిటీజన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి లు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జాతీయ జెండా ఎగురవేశారు. కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ౖకతి మోహన్ రెడ్డి,కాంగ్రేస్ మండల అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,నాయకులు ఆకుల లింగారెడ్డి,తొగిటి అంజయ్య, ఎర్రోళ్ల హన్మాండ్లు,మారు సాయిరెడ్డి,జెట్టి లక్ష్మణ్,పెంట ప్రణయ్,కంతి హరికుమార్,సౌడాల కమలాకర్, తులా రాజేందర్, మద్దెనపల్లి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం లో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ మండలం రామోజీపేట కు చెందిన కొల్లూరి వంశీ,కొల్లూరి రణధీర్ లు పెగడపల్లి మండలంలోని బతికేపెల్లిలో శుభకార్యానికి హాజరై తిరిగి వెళుతున్న క్రమంలో గొల్లపల్లి నల్లగుట్ట వద్ద ట్రాక్టర్ ను ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి.తీవ్ర గాయాలతో బాధపడుతున్నవారిని అంబులెన్స్ లో తరలించేందుకు స్థానికులు 108 అంబులెన్స్ కు కాల్ చేయగా గంటసేపటి వరకు అంబులెన్స్ కోసం ఎదురుచూసిన రాకపోవడంతో పోలీస్ సిబ్బంది ప్రైవేట్ అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం జగిత్యాల కు తరలించారు.

# మెట్‌పల్లి వార్త



## తొమ్మిది మాల కుల సంఘాల కమిటీకి పట్టణ అధ్యక్షుని ఎన్నిక

మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త :



పట్టణం లో తొమ్మిది సంఘాలు ఇంద్ర నగర్ మాల ఒక్కటి సంఘం, ఇంద్రనగర్ రెండు మాల సంఘం , ఇంద్రనగర్ మూడు మాల సంఘం,బంటు పేట మాల సంఘం, ఆదర్శనగర్ మాల సంఘం, అంబేద్కర్ మాల సంఘం, రేగుంట ఒకటో మాల సంఘం రేగుంటా రెండో మాల సంఘం , ఆర పేట మాల సంఘం, వెంకట్రావుపేట్ద్ మాల సంఘం, తొమ్మిది సంఘాలు మన సంఘ పెద్ద మనుషులు మరియు సభ్యులు సమావేశమై మెట్పల్లి పట్టణ మన సంగం 9 సంఘాలు కలిపి ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని ఇందులో కమిటీ వేయబడినది అలాగే అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా :దాసరి బాబు, గౌరవ అధ్యక్షులు: మేకల హన్మాడ్లు, రాచమల్ల సురేష్, పొట్ట రాజేశ్వర్, ఉపాధ్యక్షులు: బక్కూరి మధు, మేకల సాగర్ ,పట్నం శేఖర్, ప్రధాన కార్యదర్శిగా :బిట్లుగు కార్తీక్, క్యాషియర్: కావాలి బాలకిషన్ కార్యదర్శులు మేకల వెంకటేష్, కారం మారుతి,తాండ్ర రామచందర్ ,బాల్క రవీందర్ , సోమిడి శ్యామ్ ,గోరుమంతుల మారుతి, సోమడి రాజన్న, అమ్ముల ప్రవీణ్ ,గుమ్మడి వినోద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అందరూ సమిష్టిగా కృషిచేసి ఒకే తాటిపైకి వచ్చి ఎలాంటి వర్గపోరులు,నాయకత్వపోరులు లేకుండా మాలలఐక్యత అనే నినాదాన్ని అన్నిగ్రామాలకు చేరవేసి అన్నిగ్రామాల మాలసంఘాల బాధ్యతగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానం చేశారు.

## అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం

### ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



అరుణాచల గిరి ప్రదక్షి ణ యాత్రకు మెట్ పల్లి ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 9న కలదని,ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 9న మధ్యాహ్నం 2 గంటలకు మెట్ పల్లి బస్ స్టేషన్ నుంచి బస్ బయలుదేరి కాణిపాకం,గోల్డెన్ టెంపుల్ దర్శనం,మరుసటి రోజు 10వ తేదీన రాత్రి వరకు అరుణాచలం చేరుకుని,11వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షి ణ అనంతరము తిరిగి సాయంత్రం 4 గంటలకు అరుణాచలంలో బయలుదేరి 12వ తేదిన మెట్ పల్లి కి బస్ చేరుకుంటుందని డిఎం దేవరాజ్ తెలిపారు.సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.5వేలు,పిల్లలకు రూ.4 వేలు గా నిర్ణయించబడినదని,అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 7382848630,9959412713, 95330 06606, 7382851039, 9948941541,అలాగే ఈ సర్వీస్ కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని,ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# సిరిసిల్ల వార్త

## పారదర్శకతో ప్రజా ప్రభుత్వం పరిపాలన

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*





ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారితనంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఆది శ్రీనివాస్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమవుతున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నేతన్నకు భరోసా : సిరిసిల్లలోని నేతన్నలకు చేతి నిండా పనితో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 64 లక్షలకు పైగా ఉన్న ఎస్ హెచ్ జీ సభ్యులకు ఏడాదికి ఉచితంగా రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాధి దొరుకుతుంది. సమగ్ర శిక్ష, వివిధ శాఖలకు 202526కు అవసరమైన స్కూల్ యూనిఫారం ఆర్డర్ల ను మరమగ్గాల మ్యాక్స్ సంఘాలకు 103 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ను కేటాయించడం జరిగినది. నేతన్న పొదుపు పథకం కింద జిల్లాలోని 212 చేనేత, అనుబంధ కార్మికులు నమోదు చేయడం జరిగినది. మరమగ్గాల ఆసాములు, కార్మికులకు లబ్ది చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్ తో గౌరవ ముఖ్యమంత్రితో యారన్ డిపోను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది. 4 వేల 111 మంది మరమగ్గాల కార్మికులకు 10!! యారన్ సబ్సిడీ కింద రూ. 6 కోట్ల 91 లక్షలను విడుదల చేయడం జరిగినది.రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం: రాజన్న భక్తులకు సులువైన దర్శనం.. వసతి కల్పించేందుకు భారీగా నిధులు మంజూరు చేసి, శృంగేరి పీఠాధిపతులు, వాస్తు ఇతర పండితులు, వేములవాడ వాసులు, ప్రముఖుల సూచనలు, సలహాల మేరకు వేములవాడ ఆలయ విస్తరణ పనులకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నది. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి 202425 బడ్జెట్లో రూ. 50 కోట్లు, 202526 బడ్జెట్ లో రూ. 100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఆలయ అభివృద్ధి పనులకు గౌరవ సీఎం, ఇతర మంత్రులు భూమి పూజ చేశారు.

## గోగుల రమేష్ ను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



కంచర్ల గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు గోగుల రమేష్ కూతురు వారం రోజుల క్రితం మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతు కూతురి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకొని పరామర్శించిన జిల్లా కో అప్సన్ సభ్యుడు ఎం డి చాంద్ పాషా, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు గూగులోతు సురేష్ నాయక్ పరమర్శించారు విరితో పాటు బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సామల్ల దేవరాజ్ కంచర్ల గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల లింబాద్రి, కట్కూరి రాజు, బండి మహేందర్ ఉన్నారు

## రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రూపొందించిన భూభారతి చట్టంలో భాగంగా గంభీరావుపేట మండలంలో మంగళవారం నుండి తలపెట్టిన రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలని తహసిల్దార్ మారుతి రెడ్డి కోరారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈ నెల 17 వరకు వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరగనున్నట్లు వివరించారు. లోని ఆయా గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాలలో అధికారులు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. సదస్సులకు వచ్చే రైతులు తమ భూ సమస్యకు సంబందించిన అసలు(ఒరిజినల్), జీరాక్స్ పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. భూ సమస్యకు సంబంధించి ఆయా గ్రామాల రైతులు రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ అన్నారు.



మొదటి రోజైనా 3వ తేదీన కుర్దులింగాపల్లి, రామాంజుపురం,4న దమ్మన్నపేట, మల్లారెడ్డిపేట, 5 న గోరంటాల, లింగన్నపేట 6న ముని స్తాఫానగర్, లింగన్నపేట,9న సము ద్రలింగాపూర్, ముచ్చర్ల, 10న సముద్ర లింగాపూర్, శ్రీగాథ,11న శ్రీనివాసపూర్, కోళ్లమద్ది,12న గంభీంావుపేట, నర్మా13న గంభీరావుపేట, దేశాయిపేట,16న గజసింగవరం, కొత్తపల్లి17న లక్షి ్మపూర్, కొత్తపల్లి గ్రామాలలో సదస్సులు జరగనున్నట్లు వెల్లడించారు. రైతులకు సంబంధించి ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ కృషి ఫలితమే తెలంగాణ రాష్ట్రం

*ఇల్లంతకుంట,ప్రభార్తవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ సోనియమ్మకు రుణపడి ఉంటారని అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోమవారం జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో 28 వ రాష్ట్రంగా ఏర్పాటు చేసిన ఘనత సోనియా గాంధీకే దక్కిందన్నారు. కాని పదేండ్ల బి ఆర్ ఎస్ పాలనలో ప్రజలు అరిగోస పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకు విప్ ఘన నివాళి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:*

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. సిరిసిల్ల పట్టణంలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ బి గితే మహేష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, నివాళులు అర్పించారు.కలెక్టరే లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాల సముదాయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి



విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. మున్సిపల్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి అమరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించి అమరుల స్థూపానికి నివాళులర్పించారు

## ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండుగ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

రాష్ట్ర అవతరణ దినోత్సవ ము పురస్కరించుకొని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం అధికారులు జెండా ఆవిష్కరించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫరూఖ్, మండల పరిషత్తులో ప్రత్యేక అధికారి రామకృష్ణ, రక్షక భట నిలయములో ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, విద్యాధి కారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.



# నిధులున్నా సి సి రోడ్ల పనులు జరుగవా

*,వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండలంలోని గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వాం సి సి రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు ఇచ్చినప్పటికి కొన్ని గ్రామాల్లో సి సి రోడ్లు పూర్తి అయినప్పటికీ మరికొన్ని గ్రామాల్లో పనులు చేయడానికి కాంట్రాక్టర్లకు గ్రామాల్లో రెండు వర్గాలుగా ఉన్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు పొంతన కుదరక ఒక్క వర్గం నాయకులు ఒక్క కంట్రాక్టర్ పేరు చెప్పితే లేదు మేము చెప్పిన వారికే పని చేయాలనీ లేదంటే సి సి రోడ్లు వేయరాదని కరకాండిగా చెప్పడంతో సదరు కంట్రాక్టర్ పని చేయక పోవడంతో నిరూపయోగంగా మారిపోయిన నిధులు ఏమి చేయలేని స్థితిలో పంచాయతీ కార్యదర్శులు కొన్ని గ్రామాల్లో నివాస యోగ్యం కానీ ప్రదేశాల్లో సైతం సి సి రోడ్లు వేశారు ఇదిలా ఉంటే మండలంలోని శాంతినగర్ గ్రామంలో కాంట్రాకర్ వద్ద అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిషన్ తీసుకున్నారన్న ఆరోపణలతో దాదాపు 50 లక్షల పనులు నిలిచిపోయాయి కంట్రాక్టర్ గ్రామంలో సి సి రోడ్డు వేయడానికి సిద్ధం చేసిన ప్రదేశాలు బురద మాయం అవుతున్న శాంతినగర్ గ్రామంలో రెండు వర్గాలుగా మారిపోయిన ప్రజలు ఘర్షణలకు దారి తీసిన సి సి రోడ్ల సమస్య మరిమడ్ల గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తి 50 వేలు ఇచ్చి పని పొందినప్పుడు పనులు ఎందుకు చేయడం లేదని వర్షాకాలం సమీపిస్తున్న ఎప్పుడు పని పూర్తి చేస్తారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మొత్తానికి శాంతినగర్ గ్రామంలో సి సి రోడ్ల పనులు వ్యక్తుల మధ్య ఘర్షణగా మారింది ఇప్పటికైనా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతి నగర్ లో సి సి రోడ్ల పనులు పూర్తి అయ్యేలాగా చూస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామానికి వచ్చిన నిధులు నిరూపయోగం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

## పారమితలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ లోని పారమిత విద్యాసంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు.వేడుకలలో




భాగంగా అన్ని పారమిత పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేసారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలను పాడి తెలంగాణ చరిత్ర,గొప్పతనాన్ని తెలియజేసే సందేశాలను ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, టి.యస్.వి. రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్,శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్విన్‌భగవతి పాఠశాలలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఆర్విన్ భగవతి పాఠశాలలో వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించారు.



పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు , డైరెక్టర్ బి. విజయలక్ష్మి  ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఉపాధ్యాయులు గ్రూపులుగా ఏర్పడి తెలంగాణకు సంబందించిన చరిత్ర, అమలవుతున్న పథకాలు, తెలంగాణ దేవాలయాలు, సంస్కృతి సంప్రదాయాలు మొదలగు విషయాలపై చక్కని వివరణలతో కార్యక్రమం ఆధ్యంతం ఎన్నో విషయాలతో కొనసాగింది. అనంతరం రమణరావు మాట్లాడుతూ ఎంతో మంది త్యాగధనుల త్యాగఫలితం మనం సాధించుకున్న తెలంగాణ అని అన్నారు. తెలంగాణ రాక పూర్వం అనుభవించిన కష్టాలన్ని తీరి తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందన్నారు. తెలంగాణ ప్రజలందరికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి ఎన్నిక

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ గా కోరెం రాజురెడ్డి నియమితులైనారు సోమవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు సోమవారం ఘనంగా



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో సురేఖ ఎంపీడీవో కార్యాలయంలో కృష్ణ ప్రసాద్ వివిధ పార్టీల అధ్యక్షులు వారి కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ సురేఖ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఎం పి ఓ నరేందర్ ఆర్ ఐ ప్రత్యూష, బాలకిషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మైపాల్ భాజాపా అధ్యక్షులు ఏనుగుల అనిల్ వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్లూబెల్స్ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ హనుమాన్ నగర్ లోని బ్లూ బెల్స్ హై స్కూల్ ప్రాంగణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు.రాష్ట్ర




అవతరణకు సంబంధించిన చరిత్రను గుర్తు చేస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను స్మరించుకునేలా ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి.కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ జంగ సునిత మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన చారిత్రక నేపథ్యం, సంస్కృతి, భవిష్యత్ తరం మీద బాధ్యత గురించి మాట్లాడారు.ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ విజయ్ కుమార్, పోలీస్ స్టేషన్లో సీఐ సంజీవ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వరలక్షి  ్మ, జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జెండా ఎగరవేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ మల్లి ఓదెలు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విజేత జర్నలిస్ట్ టీమ్...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మానకొండూరు నియోజకవర్గం క్రికెట్ టోర్నమెంట్స్ కొనసాగుతున్నాయి, అందులో భాగంగా సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తుపల్లమల్లేశం తో




కలిసి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ టాస్ వేసి ప్రెస్ వర్సెస్ పొలిటికల్ మ్యాచ్ ప్రారంభించారు, ప్రెస్ వర్సెస్ పొలిటికల్ టీం మ్యాచ్ రసవత్తరంగా కొనసాగింది. ఇందులో ప్రెస్ టీం 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ టోర్నమెంట్ ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే జన్మదినోత్సవ సందర్భంగా ముగింపు కార్యక్రమం ఉంటుందని, ఈ టోర్నమెంట్లో మన కొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా 32 టీంలు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని, క్రీడాలపై దృష్టి సారించి శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

## నేటి నుండి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు

**ఈ నెల 3 నుండి 20వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహన**

**తహసీల్దార్ ముద్దసాని రమేష్**

చిగురుమామిడి, ప్రభాత వార్త :

రైతుల భూ సమస్యల పరిష్కారం అత్యంత వేగవంతం చేయుటకు తెలంగాణ ప్రభుత్వం, రెవెన్యూ శాఖ ప్రారంభించిన భూభారతి రైతు రెవెన్యూ సదస్సు లు చిగురుమామిడి మండలం లో వివిధ గ్రామాల్లో ఈ నెల 3నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ముద్దసాని రమేష్ సోమవారం రోజున విలేకరుల సమావేశం లో తెలిపారు. వీరు మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు తమ అర్జీని నిర్దేశించిన అప్లికేషన్ ఫారం లో పూర్తి వివరాలు పూరించి, సంబందించిన భూ ఆధార పత్రాలతో ఇచ్చి రసీదు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. అర్జీదారు వివరాలతో బాటు ఆధార్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్ కూడా అప్లికేషన్ ఫారం మీద తప్పకుండా రాయాలన్నారు. భూ సదస్సులు 03 వ తేదీ కొండాపూర్,04, 05, ముల్కనూర్,06 నుండి 09 వరకు ఇందుర్తి,09, 10 చిగురుమామిడి11,నవాబుపేట12,రేకొం13,బొమ్మనపల్లి16, 17 తేదీల్లో సుందరగిరి18, రామం19, ముదిమణిక్యం20 వ తేదీ ఉల్లంపల్లి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహణ కొనసాగినప్పుడు భూ సమస్యలు ఉన్న రైతులు తప్పకుండా కార్యక్రమంలో హాజరై సమస్యలు తెలపాలన్నారు. మీ ఊరిలో జరిగే ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొని విజయవంతం చేసుకోవాలని తహసీల్దార్ కోరుతున్నారు.

## నేటి నుండి పల్లెల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు..

**.రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**

**మానకొండూర్ తాహసిల్దార్ విజయ్ కుమార్..**

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కోసం నేటి నుండి ఈనెల 20 వరకు మండలంలోని ప్రతి పల్లెలో నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులను మండల రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు మండల తాహసిల్దార్ విజయ్ కుమార్ సోమవారం తెలిపారు. మండలంలో మంగళవారం ముంజంపల్లి, ఈదుల గట్టెపెల్లి, ఈనెల 5న మానకొండూర్, చెంజర్ల, 6న గట్టుదుద్దనపల్లి, 9న గంగిపల్లి, 10 న కొండపలకల, 11న అన్నారం, 12 న వెల్ది, 13 న పచ్చునూర్, 16న ఊటూర్, 17 న వేగురుపల్లి, లింగాపూర్, 18 న కెల్లేడు, 19 న వన్నారం, 20 న లలితాపూర్, దేవంపల్లి, గ్రామాలలో తేదీల వారిగా భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వ నిర్వహిస్తుందని, రైతులు రెవెన్యూ సదస్సులో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని తాహసిల్దార్ కోరారు.

# రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి

### 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. లక్షల కోట్ల అప్పు చేసినా రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, 6 గ్యారంటీలుసహా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ఈ రెండు పార్టీల పాలన, అవినీతివల్ల అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణను దిగజార్చారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు.



4 కోట్ల మంది తెలంగాణ బిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణ ఏర్పడి నేటికి 11 ఏళ్లయినా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు.తెలంగాణ ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రం. మిగులు రాష్ట్రగా ఉన్న తెలంగాణ కేసీఆర్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని ఆ అప్పు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ తలపైన 2 లక్షల రూపాయలకుపైగా అప్పు భారం మోపారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇయ్యలేని పరిస్థితి నెలకొనడంతోపాటు అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణకు తీసుకురావడం దుర్మార్గం"అని విమర్శించారు. "లక్షల కోట్ల రూపాయల అప్పు చేసినా 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పూర్తిగా చేతులెత్తేసింది. రైతుల, మహిళల, నిరుద్యోగుల, వృద్ధుల, ఉద్యోగుల, విద్యార్థులుసహా అన్ని వర్గాల ఆశలను కాంగ్రెస్ పార్టీ అడియాశలు చేసింది. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధించిందేమైనా ఉందంటే... అది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు....



# కరీంనగర్ వార్త

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక ఉందని, బ్యాడ్మింటన్ ఆడటం ద్వారా శారీరక దృఢత్వాన్ని సులభంగా పొందగలుగుతామని తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించగలుగుతారని తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాలు, పరిశ్రమలు,కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ బాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి,మంత్రితో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్ ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాలలో ఇండోర్ స్టేడియంల నిర్మాణానికి కృషి చేస్తున్నామనీ ,బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడానికి తను ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నానని తెలిపారు. నిర్వాహకులకు తన వంతు సహాయ సహకారాలను అందించడమే కాకుండా బ్యాడ్మింటన్ క్రీడా స్ఫూర్తిని పరిరక్షి ంచడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.విద్యారంగంలో రాణిస్తూ క్రీడా రంగానికి ప్రోత్సాహాన్ని ఇస్తున్న "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,డాక్టర్ మేడిపల్లి సత్యం, డాక్టర్ ఎం.సంజయ్ కుమార్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్,కార్యదర్శి గుంటపల్లి స్వామి,అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కోచ్ లు, కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు,క్రీడాకారులు పాల్గొన్నారు.




## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తున్నదని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత,వీఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వేడుకగా నిర్వహించినటువంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణాలలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి, తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల ఫలితమే నేటి తెలంగాణ అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సారాధ్యంలో ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమని,ప్రత్యేకంగా యువతకు ఎన్నో అవకాశాలు కల్పిస్తూ ఉపాధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం యువతకు గొప్ప వరమని వారు చెప్పారు.రైతులు తెలంగాణ రాష్ట్రంలో కృషి చేస్తున్నారని అందుకు ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం తినుబండారాలకు గిడ్డంగులా మారాయని చెప్పారు.ఇటీవల కాలంలో ప్రభుత్వం వారు సబ్బండ వర్గాలకు, పేద ప్రజలకు రేషన్ కార్డులను జారీ చేయడం శుభ పరిణామమని, పేదరికం లేని తెలంగాణ రాష్ట్రంగా చూడడమే ప్రతి ఒక్కరు ధ్యేయంగా పెట్టుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు,అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అమరుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన..!!

### రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా పునరంకితం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్.ఎం,డీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యువకులు, ఉద్యమకారుల అమరత్వంతో సిద్ధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినాన అమరులైన పోరాట యోధులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని అప్రజాస్వామికవాదుల చేతుల్లో పెట్టకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షి ంచే కాంగ్రెస్ పార్టీ చేతుల్లో పెట్టి నియంతృత్వాన్ని పారద్రోలిన తెలంగాణ ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్లాలని, ప్రజల ఆశలు నెరవేరాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్షి ్మనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, అలువాల కోటి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, పోలు రాము,రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి,తమ్మనవేణి రమేశ్ యాదవ్, అట్ల అనిల్, ఒడెలు, శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, వంగల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# వందరోజుల మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కార్యక్రమంలో..
# జమ్మికుంట, హుజరాబాద్‌లను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

## మున్సిపాలిటీల కమీషనర్లు యండి అయాజ్, కె సమ్మయ్య..
## ఆవిర్భావోత్సవ పండుగలో ఘనంగా ర్యాలీలు.. 2కె రన్‌లు..

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

ఎందరో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి 12వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం రోజున కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకరవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధేశాలకు అనుగుణంగా మున్సిపల్ కమీషనర్లు మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్యలు, రెండు మున్సిపాలిటీల సిబ్బంది ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమంతో పాటు అమరవీరుల స్థూపాలను సప్తవర్ణాల పుష్పాలతో సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ యండి అయాజ్, మున్సిపాలిటీ సిబ్బంది, మహిళా సంఘాలు, పట్టణ పుర ప్రముఖులు ఆశేశంగా తరలివచ్చిన జనం మధ్యన మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అమరవీరుల స్థూపం వద్ద అమరువీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కోసం తరలివచ్చిన జనంతో, మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. ఇది ఇలా ఉండగా, హుజురాబాద్ మున్సిపాలిటీలో రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి సాయిరూప గార్డెన్స్ వరకు మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్య, ముఖ్య అతిథిగా హజరైన ఎసిపి వి మాదవి, మున్సిపల్ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ఘనంగా ర్యాలీ, 2కె రన్ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

జమ్మికుంట మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సదస్సులో కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 151 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తిపన్ను చెల్లింపులో రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచినందుకు గాను, రాష్ట్ర ప్రభుత్వం జమ్మికుంట పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసారని, ఆ నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులను సర్వంగా సుందరంగా తీర్చిదిద్ది జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిని తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా నిలుపుదామని మున్సిపల్ సిబ్బందితో పాటు పట్టణ ప్రజాప్రతినిధులు, సబ్బండ వర్గాల ప్రజలు అందరు సహకరిస్తారని, మీ అందరి సహాకారంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి ముందుకు సాగుతుందని కమీషనర్ అయాజ్ పేర్కొన్నారు. ఈ వందరోజుల ప్రణాళికలో రానున్న మూడు మాసాల పాటు పారిశుద్యానికి, త్రాగునీటికి అధిక ప్రాధాన్యతనిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ ఆధేశాలకు అనుగుణంగా పట్టణంలోని ఖాళీ ప్రదేశాలను గుర్తించి, నీటి నిల్వలేకుండా, చెత్తచెదారాలు లేకుండా ఆ యాజమానులకు ముందుగా నోటీసులు ఇచ్చి, శుభ్రత కార్యక్రమాలు చేపడుతామని, వారు తొలగించాని యెడల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టి, అందుకు సంబందించిన చార్జీలను ఆ యజమాని వసూలు చేయడం జరుగుతుందని కమీషనర్ అయాజ్ తేల్చి చెప్పారు. పట్టణంలో యోగ సెంటర్, అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్ లాంటి మారో నాలుగు చౌక్‌లను తీర్చిదిద్దబోతున్నట్లు కమీషనర్ అయాజ్ పట్టణ ప్రజలకు శుభవార్త చెప్పారు. అనంతరం మున్సిపాలిటీ పారిశుద్య కార్మికులకు ఆప్రాన్స్ అందజేసారు.

హుజురాబాద్ మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హుజురాబాద్ ఎసిపి వి మాధవి హాజరై మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ హుజురాబాద్‌గా తీర్చిదిద్దుటకు పట్టణ ప్రజలు సహకరించాలని సమిష్టిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఎసిపి మాధవి పిలుపునిచ్చారు. కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ పురపాలక సంఘంలో పట్టణ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని పారిశుద్య పనులకు త్రాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మున్సిపాలిటీ చేపడుతున్న హుజురాబాద్ పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరిగిందని, పట్టణంలో అన్ని విధాల అందరి సహాకారంతో తీర్చిదిద్దడం జరుగుతుందని కమీషనర్ సమ్మయ్య తేల్చిచెప్పారు. పట్టణంలోని 30వార్డులలో ప్రత్యేక ప్రణాళికలు

రూపొందించి జంగల్ క్లీయరెన్స్ చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో హుజురాబాద్ మున్సిపాలిటీ ఆస్తిపన్ను చెల్లింపులో మూడోవ స్థానంలో నిలిచిందన్నారు. మున్సిపాలిటీ సిబ్బందికి అప్రాన్స్‌లు పంపిణీ చేసారు. జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో కమీషనర్ అయాజ్‌తో పాటు మున్సిపల్ అధికారులు ఏఈలు నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, దీపిక, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, సానిటరి ఇన్‌స్పెక్టర్ మహేష్, ఉస్మాన్ పాషా, సదానందంతో పాటు మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పిలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో పట్టణ సిఐ కరుణాకర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, పట్టణ పురప్రముఖులు, ఎడిఎంసి మల్లీశ్వరి, మెప్మా ఆర్పిలు, ఏఈలు సాంబరాజు, యండి రషీద్‌లతో పాటు సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.





# హుజూరాబాద వార్త



## జమ్మికుంట సిగలో.. మరో కలికిత రాయి..
## లక్ష్మినర్సింహా ఆసుపత్రి.. ప్రారంభించిన ప్రణవ్..

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

సర్కారు, ప్రైవేట్ ఆసుపత్రులు అనగానే హైద్రాబాద్, వరంగల్, కరీంనగర్ లాంటి అత్యాధునిక సదుపాయాలు కల్గిన కార్పోరేట్ ఆసుపత్రులు గుర్తుకు వస్తాయి. అలాంటిది కరీంనగర్ జిల్లాలో వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో కోట్లాది రూపాయల వ్యయంతో అన్ని వర్గాల ప్రజలకు అన్ని విభాగాలలో కార్పోరేట్ వైద్యం అందించేందుకు గ్రామీణ స్థాయి వైద్య ఖర్చులతో పట్టణ నడిబోడ్డున జమ్మికుంట సిగల మరో కలికిత రాయి లక్ష్మినర్సింహా ఆసుపత్రిని రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ కె సురంజన్, డాక్టర్ కె లావణ్య దంపతుల చేతుల మీదుగా నిర్మించిన ఈ ఆధునిక కార్పోరేట్ ఆసుపత్రిని సోమవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, ఖాజీపూట ఎసిపి పింగిలి ప్రశాంత్‌రెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు అంకం సుదాకర్, కరీంనగర్ మాజీ జెడ్పి చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటిల చేతుల మీదుగా ఘనంగా ప్రారంబించారు. అనంతరం ముఖ్య అతిథిగా హజరైన అనేక మంది ప్రముఖులు పలు విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ జమ్మికుంట లాంటి రూరల్ ఏరియాలో వరంగల్, కరీంనగర్‌ను మించి రాజదాని హైద్రాబాద్ లోని కార్పోరేట్ స్థాయి ఆసుపత్రిని జమ్మికుంటలో నిర్మాణం చేసి, అన్ని విభాగాలలో పదుల సంఖ్యలో నిశ్నాతులైన అనుభవం ఉన్న డాక్టర్లను అన్ని విభాగాలలో సమకూర్చుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా హుజురాబాద్ ప్రాంతంలోని ఈ ప్రముఖ కార్పోరేట్ ఆసుపత్రి పరిధిలో ఎక్కువ ఈ ప్రాంతంలో మందు (విషం) తాగిన కేసులు, స్నేక్ బైట్ (పాము కాటు కేసులు) హార్ట్‌స్ట్రోక్ కేసులు, ప్రమాదాలు (ఆక్సిడెంట్) కేసులు సరిపడే విధంగా అత్యాధునిక వైద్య పరంగా అపరేషన్ థియేటర్లను సమకూర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఈ లక్ష్మి నర్సింహా ఆసుపత్రి 24గంటలు ఏడు రోజులు ఒక సంజీవనిగా రక్షిస్తుందని, ఇంత మొత్తాన్ని ప్రభుత్వ బ్యాంకుల ద్వారా లోన్లు తీసుకుని ఈ ప్రాంత ప్రజల కోసం నిర్మించిన లక్ష్మి నర్సింహా వైద్యులు సురంజన్, లావణ్యలను ఒడితల ప్రణవ్‌తో పాటు ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులు మంత్ర ముగ్దులై వైద్య దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, సాయిని రవి, సుంకరి రమేష్, అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, తహసిల్దార్ యం వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, పూదరి రేణుక శివకుమార్, పట్టణానికి చెందిన పలు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్‌లకు కార్మికులే పునాది..
## రైతులకు అండగా ఉంటాం.. ఒడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. మొదట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అనంతరం హుజురాబాద్ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు పుష్పగుచ్చాలు వేసి, వందలాది మంది సమక్షంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దక్షిణ భారతదేశంలోనే రెండోవ అతిపెద్ద కాటన్ మోడల్ మార్కెట్‌గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం, కార్మికుల ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవానికి ఒడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో పేరున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ జమ్మికుంట అని, సుమారు వెయ్యి మంది దడ్వాయిలు, హామాలీలు, బట్టిపోత, చాటపోత వందలాది మంది కార్మికులు ఉన్న ఈ వ్యవసాయ మార్కెట్ నిత్యం వంద గ్రామాల రైతులతో కిటకిటలాడుతుండడం హర్షణీయమన్నారు. దేవుడి దయవల్ల సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతన్నలు పండించిన పంటలు మన జమ్మికుంట మార్కెట్‌కు రావడం గర్వించదగ్గ విషయమన్నారు. మార్కెట్ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నదని ప్రణవ్ వెల్లడించారు. మార్కెట్‌లో పనిచేస్తున్న వందలాది మంది మహిళా కార్మికుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, త్వరలో వాటిని పరిష్కరిస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు. మహిళల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం చేపట్టిన ఆ పథకం మహిళల నీడలోనే కొనసాగే విధంగా ఉంటుందన్నారు. మహిళల ఆర్థిక సాధికారత లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, మహిళల సమగ్ర అభివృద్ధి కట్టుబడి ఉందని ప్రణవ్ స్పష్టం చేసారు.

### బిజెపి, బిఆర్ఎస్ రెండు చీకటి ఒప్పంద పార్టీలే..

తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమతి రెండు పార్టీలు రాష్ట్రంలో కుస్తీ.. దేశంలో దోస్తీలు చేస్తూ.. చీకటి ఒప్పంద పార్టీలుగా కొనసాగుతున్నాయని, ఈ విషయం ఎన్నికల సమయంలో తాను ఆనాడే చెప్పానని ఒడితల ప్రణవ్ గుర్తు చేసారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి, కార్మిక రంగానికి చేసినటువంటి అభివృద్ధి శూన్యమన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక ఇందిరమ్మ ఇండ్లు కానీ, ఒక్క రేషన్ కార్డు కానీ ఇచ్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. 10 సంవత్సరాల పాలన బిఆర్ఎస్‌లో ధనార్జనే ధ్యేయంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు సాక్షాత్తు కేసిఆర్ కూతురు చెప్పిన అవినీతి మాటలు, బిజెపి నాయకుల చీకటి ఒప్పందాల విషయాలు బయటకు వస్తున్న విషయాలను ప్రణవ్ గుర్తు చేసారు. అనంతరం 960 మంది హామాలీ కార్మికులకు 20లక్షల రూపాయల విలువ చేసే బట్టలను ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున ప్రణవ్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి మల్లేషం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, సుంకరి రమేష్, సాయిని రవి, పర్లపల్లి రమేష్, యండి సలీంపాషా, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, దొనకొండ మల్లారెడ్డి, పూదరి రేణుక శివకుమార్, మార్కెట్ పాలకవర్గ సభ్యులు, హమాలీ సంఘం నాయకులు, వందలాది మంది రైతులు, కార్మికులు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ

**-దేశంలోనే తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానం**

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతదేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే తక్కువ సమయంలో అభివృద్ధి పథంలో నడుస్తోందని, సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందని, ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపి అంబర్ కిషోర్ హాజరై ముందుగా పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క విషయంలో ముందంజలో ఉందని, ఇదేవిధంగా భవిష్యత్తులో కష్టపడి పని చేసి ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టి పోలీస్ శాఖ



తరపున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళ భద్రత అనేది తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యతతో ఉందని తెలిపారు. భవిష్యత్తులో పోలీస్ వారికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని, భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ ప్రత్యేకమైన స్థానం ఉండాలని సిపి ఆకాంక్షించారు. అనంతరం పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ప్రతాప్, సురేందర్, ఎ.ఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

---

# పెద్దపల్లి వార్త

## పెద్దపల్లి డిసిపిని అభినందించిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ డిసిపి పుల్ల కరుణాకర్‌ను తెలంగాణ పోలీసు సేవ పతకంకు ఎంపిక చేసింది. పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ని మర్యాదపూర్వకంగా కలవగా ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం సిపి అంబర్ కిషోర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంకితభావంతో, నీతి నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని, ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సిపి ఆకాంక్షించారు.

---

# లక్ష్యాలను సాధిస్తూ తెలంగాణ అభివృద్ధికి బాటలు వేద్దాం

**సింగరేణి ఆర్జీ I జీఎం డి.లలిత్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ తెలంగాణ అభివృద్ధికి బాటలు వేద్దామని ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ సింగరేణి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ 1 ఆధ్వర్యంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జీఎం డి.లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేశారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. వందలాది కళాకారులు, అధికారులు, ఉద్యోగులతో జీఎం కార్యాలయం వద్ద నుంచి తెలంగాణ రన్ చేపట్టారు. జీఎం కార్యాలయం నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ఈ రన్ కొనసాగింది. వివిధ సాంస్కృతిక కళాకారులు ఒగ్గు, డోలు విన్యాసాలు, నృత్య కళాకారులు, భవాని పోతురాజుల వేషాలు, మహిళల డప్పు చప్పుళ్ళు, బోనాలు, కోలాటం, బతుకమ్మలు, డిజే సౌండ్ సిస్టంతో నృత్యాలు చేస్తూ ఈ ర్యాలీలో వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం చౌరస్తాలో మానవ హారంగా నిలబడి కళాకారుల నృత్యా విన్యాసాలతో హోరెత్తించారు. సాయంత్రం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్త్ కళాకారులచే పలు ప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వివిధ రకాల రుచికరమైన వంటకాల స్టాళ్లను ఏర్పాటు చేయగా జీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీఎం క్వాలిటీ వైద్య, ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరీ కే.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, జితేందర్ సింగ్, వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి తదితరులున్నారు.

---

## ఆర్ఎఫ్‌సిఎల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఇఓ అలోక్ సింఘాల్, సిజిఎం ఉదయ్ రాజహంస హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయాభివృద్ధిలో ఆర్ఎఫ్‌సిఎల్ కీలక పాత్ర పోషిస్తుందని, తెలంగాణ వ్యవసాయ, రసాయన రంగాల వృద్ధి, పురోగతిల ఆర్ఎఫ్‌సిఎల్ ఎంతో దోహద పడుతుందని, రాష్ట్రం మొత్తం యూరియా ఉత్పత్తిలో ఆర్ఎఫ్‌సిఎల్ 25శాతం అందిస్తుందని, ఆ దిశగా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

---

# పదకొండు ఏళ్లలో తెలంగాణలో వందేళ్ల విధ్వంసం

**స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎందరో త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిరదని, దశాబ్దాల పోరాటాల తర్వాత, ఎన్నో త్యాగాల ఫలితంగా తెలంగాణ ఏర్పడిరదని, ఇది కేవలం ఒక రాజకీయ సరిహద్దు కాదని, ఒక సంస్కృతి, భాష, సంప్రదాయాల యొక్క ఒక ప్రత్యేకమైన రాష్ట్రమని, ఇది ఒక కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించి నేటికీ పదకొండు ఏళ్ళు అవుతున్న తరుణంలో ఈ ఈ పదకొండేళ్లలో ఏలిన ప్రభుత్వాలు వందేండ్ల విధ్వంసం జరిపాయని!!! ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది విద్యార్థులు యువత ప్రాణ త్యాగం చేసారని గుర్తు చేశారు. నాడు యూనివర్సిటీలు ఉద్యమ నిలయాలుగా మారారని పిల్లాడిని నుండి వృద్ధుడి వరకు పిడికిలి బిగించి కన్నెర్ర చేసి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మా నీళ్లు, మా నిధులు, మా ఉద్యోగాలు మాకు కావాలని పోరాటం చేసి రాష్ట్రాన్ని సిద్ధించుకుంటే దొరల పాలనా గడీల పాలనాలు కొనసాగిస్తున్నారని, మిగులు రాష్ట్రంగా ఏర్పడితే అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేసారు. పోరాటాల పురిటి గడ్డ విప్లవ చైతన్యం కలిగిన విప్లవాల గని గోదావరిఖనిలో కనీసం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని తెలిసికూడా అమరవీరుల స్థూపానికి గౌరవ సూచికంగా అధికారికంగా ఎలాంటి అలంకరణ చేయకపోవడం అమరవీరులను అవమాన పర్చినట్టేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం రామగుండం నగర పాలక సంస్థ ముఖ్య అధికారులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేస్తూ వారి మెప్పు పొందేందుకే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వారితో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరవీరుల స్థూపాన్ని అగౌరవపరిచిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, సరిత, రామ, శిరీష, గడప శ్రీకాంత్, మల్లికార్జున్, రమాదేవి, స్వరూప, రామ, విజయ తదితరులు పాల్గొన్నారు.

---

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

**పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నేటి నుంచి 20 వరకు పెద్దపల్లి డివిజన్‌లోని అన్ని మండలాల్లో గల రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులలో అధికారుల బృందాలు రెవెన్యూ గ్రామాల వారీగా సందర్శించి, రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రైతులందరూ భూసమస్యల అర్జీలతోపాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు సమర్పించాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలులో సుల్తానాబాద్ సింగిల్ విండో టాప్

**సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలులో సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నంబర్ వన్ టాప్ లో నిలిచిందని సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా 10 కొనుగోలు కేంద్రాలలో మొత్తం లక్ష 55 వేల926.40 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి సుల్తానాబాద్ సింగిల్ విండో సొసైటీ చరిత్రలోనే అత్యధికంగా కొనుగోలు చేశామన్నారు. ఇందుకు సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డి సి ఓ శ్రీ మాల, రైతులకు అధికారులకు చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ

పార్టీకి నష్టం జరిగిన ప్రజల పక్షాన నిలిచిన సోనియా గాంధీ

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణంలోని ప్రజా భవన్ లో జాతీయ జెండాను ఎగురవేసి ఆయన మాట్లాడారు బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలుగా నిలిచిందని కొందరు నాయకులు రాజకీయ పబ్బం గడపడం కోసం తామే తెలంగాణ తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని వాస్తవ విషయం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు తెలంగాణ ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ పాత్ర క్రియా శీలకంగా ఉంటుందని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో చొప్పదండి నియోజకవర్గం అన్నారు గత పాలకుల రాజ్యంలో అవినీతి రాజ్యం వెల్లిందని నేడు అభివృద్ధి సంక్షేమము మాత్రమే కనిపిస్తుందని అన్నారు అనంతరం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించగా



మార్కెట్ కమిటీ యార్డ్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ జండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీకౌన్సిలర్ కొట్టె అశోక్ నాయకులు కునమల్ల రాజశేఖర్ తోడేటి డేవిడ్ పురం రాజేశం మావురం రాములు గుర్రం రమేష్ గౌడ్ మునగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు ముని గాలరాజేందర్ గుంటి స్వరూప కడారి శంకర్ పలువురుకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

గంగాధర,ప్రభాత వార్త..



గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్.గత బిఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఒక్క గంగాధర మండలంలోని 721 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదలకు అండగా నిలిచింది 10 ఏళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో అర్హులు అయినా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుమల్ల మనోహర్, గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రోమాల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం మానాల గ్రామం లోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు, కార్యక్రమ ్ లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ,అనంతరం ఆయన మాట్లాడుతూ, బీరప్ప కామరాతి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాలకి ఆహ్వానం పలికిన గొల్ల కురుమ అలయ కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పూర్వ కాలం నాటినుండి ఇటువంటి ఆచార సంప్రదాయాలు పాటించడం ఎంతో గొప్ప విషయమని నేడు ఇటువంటి కార్యక్రమాలు జరపడంలో పల్లెలు పట్టుకొమ్మలుగా



నిలుస్తున్నా యని, స్వామి అమ్మవార్ల దయతో అందరు సుభిక్షంగా అష్ట ఐశ్వర్యలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ,కురుమ సంఘం అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు మధు నాయకులు మాజీ ఉపసర్పంచ్ రాజన్న శేఖర్ రాకేష్ తిరుపతి కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు

## పోతారంలో ఉచిత వైద్య శిబిరం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం పోతారం గ్రామంలో సోమవారం కరీంనగర్ చెందిన శ్రీ వన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా వైద్య శిబిరానికి తరలివచ్చిన సుమారు 250 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు, కార్యక్రమంలో ఆసుపత్రికి చెందిన వైద్యులతో పాటు , కంటే అరుణ్ కుమార్, ఆరే శేఖర్ కోరలింగయ్య తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ యార్డ్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి డైరెక్టర్లు కనకుంట్ల జలంధర్, బర్ల లింగయ్య ముప్పారపు సాగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి సహాయ కార్యదర్శి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

మండల తహసీల్దార్ పి నవీన్ కుమార్

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ పి నవీన్ కుమార్ తెలిపారు ఈ మేరకు ఈనెల మూడు నుండి 19 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులను గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు వ్యవసాయ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు ఈనెల మూడున భూపాలపట్నం గ్రామంలో నాలుగు న కొలిమి కుంట గ్రామంలో 9న ఆర్నకొండ గ్రామంలో 10న చాకుంట గ్రామంలో 11న చిట్యాలపల్లిలో 12న రాగంపేటలో 13న ఎదురుగట్లలో 16 నా గుమ్లాపూర్ లో 17న రుక్మాపూర్ లో 18న కాట్నేపల్లిలో 19న చొప్పదండిలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు ఆహ్వానం

మల్యాల, ప్రభాత వార్త

మల్యాల మండలంలోని నూకపల్లిలో గల మోడల్ స్కూల్లో 202526 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న పి జి టి ఇంగ్లీష్ , టీజీటీ హిందీ టి సి పోస్టుల ను గంటల ప్రాతిపదికన భర్తీ చేయడం గాను అర్హత ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిత్య తెలిపారు, పిజిటి సంబంధిత సబ్జెక్టులో పీజీ తో పాటు బీఈడీ, టీజీటీ కి సంబంధిత సబ్జెక్టులో టి ఇ టి క్వాలిఫై అయి ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు తమ అర్హత ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ సెట్ తో ఈ నెల 6 శుక్రవారం మధ్యాహ్నం 1 గంటలోపు పాఠశాలలో తమ వివరాలు అందజేయాలని కోరారు,

## నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని విద్యాలయ ప్రిన్సిపల్ పి మంగతాయారు తెలిపారు ఈ మేరకు 2026 27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశాలకు జులై 29 లోగా దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు 13 డిసెంబర్ 2025న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించుకోవాలని సూచించారు ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..

ఎస్సై ప్రశాంత్ రెడ్డి

కొనరావుపేట జులై 2ప్రభాతవార్త



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు సోమవారం నిమ్మ పెల్లి ఎక్స్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడుపుతే ప్రమాదం జరుగుతే కుటుంబానికి పెద్ద తీరనిలోటని గ్రామంలోని యువత మద్యానికి గంజాయికి అలవాటు కావద్దని అలవాటు అయితే మీ ఉజ్వల భవిష్యత్తును పదు చేసుకుంటారని గ్రామాల్లో ఎక్కడైనా గంజాయి తాగిన అమ్మిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై తిరుమల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం

కోనరావుపేట జూన్02(ప్రభాతవార్త:






స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేస్తోంది. గ్రామ పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలు నవీకరిం చాలని, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తిచేసి మంగళవారం నాటికి సమగ్ర నివేదిక సమర్పిం చాలని జడ్పీ సీఈఓలు, డీపీఓలకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని జడ్పీ, డీపీఓ కార్యాల యాల్లో ఉద్యోగులు, అధికారులు రెండు రోజులుగా నివేదికల తయారీలో నిమగ్నమ య్యారు. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే ఉద్యోగుల వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఎన్నికలు రెం డు లేదా మూడు దశల్లో నిర్వహిస్తే ఎంత మంది సిబ్బంది అవసర మవుతారు. ఎన్ని వాహ నాలు కావాలి. ఎంత వ్య యం అవుతుందనే వివ రాలు నివేదికలో పొందు పరచ నున్నారు. రెవెన్యూ అధి కారులు 2025 జనవరి 5న ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ఆధారంగా పంచాయ తీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబి తాలను ఫిబ్ర వరిలో రూపొం దించారు. తాజాగా మార్పులకు అనుగుణంగా పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు సరిచేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సాఫ్ట్‌వేర్‌లో ఓటర్ల జాబితాలు రూపొంది స్తున్నారు. ఎంపీ డీఓలు మండల స్థాయిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వివరాలు, ఓటర్ల జాబితాలు నవీకరిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలు మ్యాపింగ్ చేస్తున్నారు గ్రామాల్లోని ప్రధాన కూడలి వద్ద రిజర్వేషన్లపై చర్చించు కుంటున్నారు త్వరలోనే ఎన్నికలు వస్తాయని ఇప్పటికే గ్రామాలలో కొందరు ఓటర్లకు ఆకట్టుకునేందుకు విందులు ఏర్పాటు చేస్తున్నారు త్వరలోనే ప్రభుత్వం ప్రకటన చేస్తుందని వేచి చేస్తున్నారు

## అంగన్వాడిలో పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

### జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని చెక్కపల్లి మరియు వేములవాడ అర్బన్ సెక్టార్ పరిధిలో జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల నెలవారి సమీక్షాసమావేశం సోమవారం జరిగిందిఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీ రాజ్యం మాట్లాడుతూ అంగన్వాడి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పిల్లల్ని అంగన్వాడి పాఠశాలలో చేర్పించే విధంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు సూపర్వైజర్లు సిడిపిఓ కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో సర్వే చేయడం అలాగే బడి బయట ఉన్న బడిడు పిల్లల్ని గుర్తించడం వారిని తిరిగి పాఠశాలలో చేర్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు... అలాగే పిల్లలో శారీరకపరమైన మానసికపరమైన ఎదుగుదల లోపాలు ఏవైనా ఏర్పడినప్పుడు వాటిని గుర్తించడం వాటిని సవరించడం కోసం ఎర్లీ డిటెక్షన్ సంబంధించిన ప్రశ్నలని విద్యార్థులతో పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ



సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించకపోతే వారికి చైల్డ్ మ్యారేజ్ చేసే అవకాశాలు ఉంటాయి కాబట్టి వారిని తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో వారికి అడ్మిషన్లు కల్పించాలని సూచించారు. వారి వివరాలు ఒకవేళ ఉన్నట్లయితే కార్యాలయానికి పంపిస్తే ఇట్టి విషయంలో సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నిర్మల అంజమ్మ పాల్గొన్నారు

# చెరువు అనుకుంటే పొరపాటే...!

కోనరావుపేట, జూన్2(ప్రభాతవార్త:



పచ్చని చెట్లు, చుట్టూ అందమైన భవంతుల ఇండ్లు నిండుగా నీటితో కళకళడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం తలపిస్తుందని అనుకుంటే తప్పులో కాలేసినాట్లే.. ఎందుకంటారా..మీరు చూసేది చెరువు కాదు మురికి కుంట.. నమ్మశక్యం కావడం లేదా.. నిజమండి బాబూ ఇది మరెక్కోడ కాదు కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ప్రధాన రోడ్డు వెంబడి ఇండ్ల మధ్యలో మురుగు నీరు ఇలా నిల్వ ఉండిపోయింది. వర్షకాలం వస్తే చాలు చుట్టూ పక్కల నీరంతా కుంటలో చేరి నిలిచిపోతుంది. దీంతో నీరంతా ఎటు వెళ్లిపోవడానికి అస్కారం లేక చెత్తచెదారంతో మురుగు నీరుగా పారి దుర్వాసన వెదజల్లుతుంది. ఇక నిత్యం చుట్టూ పక్కల ఇండ్లలో నివాసం ఉంటున్న గ్రామస్తుల పరిస్థితి అంత ఇంతా కాదు. ఎప్పుడు ఇంటికి తాళం వేసి పనులకు వెళ్లిపోతామని ఎదురుచూస్తుంటారు. ఈ సమస్య వారి ఒక్కరిదే కాదు. ప్రధాన రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు, పక్కనే టీ త్రాగేందుకు హోటల్‌కు వచ్చే గ్రామస్తులందరికీ కుంటతో సమస్యనే. ఎందుకంటే మురుగు వాసనకు ముక్కుమూసుకోని వెళ్లడం తప్ప మరోటి లేదు. అంతేకాకుండా మురుగు నీటితో దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతున్నాయి. ప్రజలు రోగాల బారినపడే ప్రమాదం ఉంది. సమస్య పరిష్కారించడానికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రయత్నంచ చేసిన సమస్య పరిష్కారం కావడం లేదు. మురుగు నీరు నిలిచిన ఖాళీ స్థలం యజమాని ఎవ్వరు చెప్పిన వినకపోవడంతో సమస్య ఎప్పుడు అలాగే మిగిలిపోతుంది. ఖాళీ స్థలాన్ని మట్టిపోసి చదును చేయాలేని చెప్పిన వినకుండా ఏ అధికారి ఏమి చేయలేడంటూ దురుసుగా వ్యవహరిస్తున్నాడు. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి సంబంధిత భూ యాజమానిపై చర్యలు తీసుకోని సమస్యను పరిష్కారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.నరకం అనుభవిస్తున్నాం...బుర గంగయ్య, మామిడిపల్లినా ఇంటికి అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న మురుగు నీటితో నరకం అనుభవిస్తున్నాం. వర్షకాలం వచ్చిందంటే చాలు ఇంట్లో ఉండడం ఇబ్బందిగా మారింది. ఖాళీ స్థలం యజమాని అందులో మట్టి పోయకుండా ఉంచడంతో చుట్టూ రోడ్డు ఇండ్లు ఉండి నీరు ఎటువెళ్లలేక నిల్వ ఉండిపోతుంది. దీంతో చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన ఎవ్వరు ఏమిచేయలేకపోతున్నారు. మురుగు నీటిపై దోమలు, ఈగలు వ్యాప్తి చెందిన ఇంటిలో అన్నతినడం కూడా ఇబ్బందిగా మారింది. దుర్వాసన వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని. రేయింబవళ్ళ తలుపులు వెసుకోని ఉండడం తప్ప మరో మార్గం లేదు. ఈ మురుగు నీటి సమస్యను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి సమస్యను పరిష్కారించాలి.

వేములవాడ వార్త

## పేదవారి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కొనరావుపేట జూన్2 ప్రభాతవార్త:



పేదవారి కలను నెరవర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఏఎంసి డైరెక్టర్ అప్పాలనాగభూషణం అన్నారు సోమవారం మండలంలోని నాగారం గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన పథకాలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేదల సహకలను నెరవేర్చిందని ఎందరో నిరుపేదలు కు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొమ్మనభాస్కరరావు గ్రామ శాఖ అధ్యక్షుడు మేకలస్వామి ఇందిరమ్మ కమిటీ సభ్యులు సైన్ల నాగరాజు కొమ్ము రాజశేఖర జనార్దన్ నరసయ్య పంచాయతీ కార్యదర్శి అప్సాన విలేజ్ స్పెషల్ ఆఫీసర్ రాములు నాయక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ నాయకులు ఎన్నిక

ప్రభాతవార్త-కోనరావుపేట:



కోనరావుపేట కోనరావుపేట మండల కేంద్రంలో సోమవారం ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దండు మహిపాల్ పటేల్ ఉపాధ్యక్షులుగా కోలాకాని నాగరాజు ప్రధాన కార్యదర్శి రాస రవీందర్ రెడ్డి సెక్రెటరీ నారాయ క్యాషియర్ మందా లసంజీవ్ సలహా దారుడు పాక మహేష్, కస్తూరి కిషన్ రెడ్డి, కస్తూరి దశరథ్ రెడ్డి, కాసార్ల రాజు,ఆముద రఘు ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు నూతన కమిటీ నాయకులను రైతులుఅభినందించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్, తహశీల్దార్ కార్యాలయంలో, తహశీల్దార్ పుష్పలత, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సిరిసిల్ల అశోక్, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల తూం జలపతి, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, లతో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గంగం స్వరూపరాణి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మరియు మాజీ ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# రైతులు పంట మార్పిడి పద్ధతి ద్వారా అధిక దిగుబడిని పొందవచ్చును

జూలపల్లి,ప్రభాతవార్త:



కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా,తెలంగాణ వ్యవసాయ విభాగం సంయుక్తంగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమం పెద్దపల్లి జిల్లాలో 15 రోజుల పాటు వివిధ మండలాల్లోని గ్రామాలలో నిర్వహిస్తూ రైతులకి వ్యవసాయంలోని నూతన సాంకేతిక పరిజ్ఞానం మీద అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రోజున జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట, వడ్కాపూర్, చీమలపేట గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ముందస్తు వానాకాలం సాగు ప్రణాళిక అనే కార్యక్రమాన్ని రైతులకు నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమంలో భాగంగా రైతులకు నూతన వ్యవసా య సాంకేతిక పరిజ్ఞానం మీద శాస్త్రవేత్తలు కిరణ్, భాస్కర్, వినోద్ లు అవగాహన కల్పించారు.అదేవిధంగా భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకము,అధిక మోతాదులో ఎరువుల వాడకంను తగ్గించడం, ఖరీఫ్ సీజన్లో భాగంగా నూతన కొత్త వరి వంగడాలరకాలను ఎంపిక చేసుకోవడం,వరినారు మడిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు అలాగే ఖరీఫ్ సీజన్లో పంట సాగుకు సన్నద్ధంగా ఉండేలా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతేకాకుండా వ్యవసాయంలో వస్తున్న నూతన సాంకేతికత అయిన డ్రోన్ టెక్నాలజీ గురించి వివరించారు. రైతులు పంట మార్పిడి చేయాలని, అదేవిధంగా వరి కొయ్యలను కాల్చకుండా భూసారంను వరి రక్షించుకోవాలని, భూసారాన్ని పెంచేలా జనుము, జీలుగ లాంటి పంటలను వేసి భూమిలో కలియ దున్నాలని రైతులకు వివరించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ లక్ష్మణ్ సీనియర్ శాస్త్రవేత్త, ప్రిన్సిపల్ సైంటిస్ట్ నిరంజన్,భారత వ్యవసాయ పరిశోధన స్థానం, న్యూఢిల్లీ వారు మాట్లాడుతూ రైతులకి ఆదాయ రెట్టింపు మార్గాలను వివరించారు.రైతులు ఒక వ్యవసాయ మీదే ఆధారపడకుండా వ్యవసాయ అనుబంధ రంగాలైన అరటి, కోళ్ల పెంపకం, మేకల పెంపకము చేసేలా ముందుకు రావాలని దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కోళ్ల పెంపకం,మేకల గొర్రెల పెంపకం మీద సబ్సిడీలను అందిస్తుందని రైతులు వీటిని విని యోగించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష మాట్లాడుతూ రైతు సోదరులు ఖరీఫ్ సీజన్ కి సిద్ధంగా ఉండాలన్నారు. అదీకృత విత్తన షాప్ ల్లోనే విత్తనాలు కొనుగోళ్లు చేయాలన్నారు.విత్తన రషీద్ పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరచు కోవాలన్నారు.రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకొని రసాయనిక ఎరువులు వాడకం తగ్గింసుకొని పశువుల పెడ, కోళ్ళ ఎరువు,తదితర సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు.నాటు వేయడానికి ముందు పచ్చిరొట్ట పంటలు వేసి భూమి లో కలియ దున్నడం వల్ల సేంద్రియ కర్బనం పెరిగి భూమి సారవంతమవుతుందని, మోతాదుకు మించి పురుగు మందులు వాడకూ డదని తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో కెవికె రామ గిరి ఖిల్లా శాస్త్రవేత్తలు కిరణ్,భాస్కర్, వినోద్ శాస్త్రవేత్తలు, ఎన్ ఎమ్ ఆర్ ఐ, పౌల్ట్రీ రీసెర్చ్ శాస్త్రవేత్తలు లక్ష్మణ్, నిరంజన్,జూలపల్లి మండల వ్యవసాయ అధికారి టి. ప్రత్యూష ,వ్యవసాయ విస్తరణ అధికారులు టి.రాకేష్, జి.కిరణ్మయి,.డి.శ్రీవాణి పాల్గొనడం జరిగింది. మరింత వ్యవసాయ సమాచారం కొరకు వ్యవసాయ అధికారులు,వ్యవసాయ శాస్త్ర వేత్తల సలహాలు సూచనలు పాటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని వారియొక్క సమస్యలను చెప్పి శాస్త్రవేత్తల సలహా సూచనలు తీసుకున్నారు.

మంథని వార్త

## ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

సుల్తానాబాద్ ,ప్రభాతవార్త :



తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిఫ్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి గణేష్, తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్ బషీరుద్దీన్, పోలీస్ స్టేషన్లో సిఐ సుబ్బారెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ రాజయ్య, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెంట్ రమాదేవి, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## నేటి నుంచి 100 రోజుల సమగ్ర ఆరోగ్య శిబిరాలు

డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అన్నప్రసన్న కుమారి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నేటి నుంచి 100 రోజుల సమగ్ర ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అన్నప్రసన్న కుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని మిని సమావేశ మందిరంలో మేల్ హెల్త్ అసిస్టెంట్‌లకు, జిల్లాలోని ఐసిటిసి కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బందితో సమావేశం నిర్వహించి, ఈ కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఇందులో మేల్ హెల్త్ అసిస్టెంట్ వారి పరిధిలోని శిబిరాలకు ప్రజలను మొబిలైజ్ చేసి పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ సమగ్ర ఆరోగ్య శిబిరాలకు వైద్య పరీక్షలు చేయుటకు వైద్యాధికారి, రక్త పరీక్షలు నిర్వహించుటకు ల్యాబ్ టెక్నీషియన్, కేసులకు అవసరమైనచో కౌన్సిలింగ్ చేయుటకు కౌన్సిలర్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆరోగ్య పరీక్షలు డయాబెటిస్, బిపి, హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు, క్షయ వ్యాధి నిర్ధారణకు స్పూటమ్ పరీక్షలు కూడా నిర్వహించబడుతాయని, వీటితోపాటు పురుషులు, స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాధులు, తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఆర్.రాజమోళి, డాక్టర్ బి.శ్రీరాములు,డాక్టర్ వి.వాణిశ్రీ, డాక్టర్ బి.కిరణ్ కుమార్ తదితరులున్నారు.

## ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత తెలంగాణ ఎంతో అభివృద్ధి

ఆకెనపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని ఆకెనపల్లి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎన్.వివేక్ అన్నారు. అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి, అమరవీరుల, మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కె.రమేష్, సింగిల్ విండో మెంబర్ మంతెని మహేందర్, గాదె సుధాకర్, నరసింహారెడ్డి, మర్రి రాజ్‌కుమార్, గెల్లు కుమార్, హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

## మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంచేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

కలెక్టరేట్‌లో పిడి హౌసింగ్ కార్యాలయం ప్రారంభించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని పైలెట్ గ్రామాలలో మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224లో పిడి హౌసింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని, ఈ పనులను పర్యవేక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం పెద్దపెల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 224 నందు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో అప్‌డేట్ చేయాలని అన్నారు. మొదటి విడత పైలట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత లబ్ధిదారులను మోటివేట్ చేయాలని అన్నారు. రెండవ విడత క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో నిర్మాణ పనులకు మార్కింగ్ చేయాలని, లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా వారికి ప్రభుత్వం నుంచి త్వరగా బిల్లులు అందే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, ఎఈ, హౌసింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లిమండలం అబ్బాపూర్ గ్రామంలో సోమవారం ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ నూతన ఎన్నికను నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గా బైర తిరుపతి,ఉపాధ్యక్షులు కొమ్ము శేఖర్,క్యాషియర్ మారం నగేష్,ప్రధాన కార్యదర్శి గాండ్ల రాజు,కోశాధికారి చిప్ప అరుణ్, కార్యవర్గ సభ్యులు మారంఅనిల్,మంద సంతోష్,బైర పరశురాం,తోట తిరుపతి,కొమ్ము మహేందర్,జంగం పరుశురాం,రవి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పట్టణంలో సోమవారం కామాక్షి క్లినిక్ మెడికల్ స్టోర్ ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ మారుమూల ప్రాంత నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అనుగుణంగా ఉంటుందని, ప్రజారోగ్య సంరక్షణ కోసం క్లినికలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిరోజు జనరల్ సర్జన్ వెంగళ తేజస్విని చే ఓ పి సేవలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కామాక్షి క్లినిక్ కోడూరి రమేష్ మోనిక దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,తాసిల్దార్ స్వర్ణ, ఎంపీఓ అనిల్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్,ఏపీఎం, సీసీలు జ్యోతి,మల్లేశం,ఆర్ ఐ లు భాను ప్రసాద్,మల్లికార్జున్,పలు కార్యాలయ సిబ్బంది,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు గొల్లపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వరదన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సామ రాంరెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై చిర్ర సతీష్, మార్కెట్ ఆఫీసులో చైర్మన్ భీమ సంతోష్, వెటర్నరీ దవాఖానలో డాక్టర్ రవీందర్, శ్రీ సాయి మండల సమాఖ్య కార్యాలయం లో ఏ పి ఎం త్రివేణి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీకాంత్, మండల విద్యాధికారి కార్యాలయం లో ఎం ఇ వో జమునా



దేవి, మోడల్ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు రవీందర్, విద్యుత్ కార్యాలయంలో ఏ ఇ కొక్కు రాకేష్, రైతు వేదిక లో మండల వ్యవసాయ అధికారి కరుణ, గ్రంథాలయంలో లచ్చయ్య, కేజీబివి లో ప్రత్యేక అధికారి పద్మ, ఎంజెపి గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుస్మిత, మండల కేంద్రం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాల తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు రాజిరెడ్డి, అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు జాతీయ జెండాను ఎగరవేశారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కాంగ్రెస్

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగి స్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ స మీపంలోని అమర వీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతి రూపం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. అమరవీరుల త్యాగ ఫలంగా తెలంగాణ వచ్చిందని, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ, అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు



అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్‌ను పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించి నాయకులు, మున్సిపల్ సిబ్బందితో మెప్మా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మెప్మా ఎస్ఎస్‌హెచ్ సంఘం మహిళలకు 2 కోట్ల 69 లక్షల చెక్కును అంద జేశారు. అనంతరం పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, సాయద్ మాసర్ల, సందవేణి రాజేందర్, బండారు రామూర్తి, కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, బొంకురి అవినాష్, జగదీష్, శ్రీమాన్, సుభాష్, నాదెం, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## బారాస ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండల కేంద్రంలో జాతీయ పతాకాన్ని భారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆవిష్కరించి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అలాగే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని గుర్తు చేస్తూ అలాగే తెలంగాణ కోసం ఆత్మ త్యాగం చేసిన ఉద్యమకారులను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సింహాచలం జగన్, ఎండపల్లి మాజీ మారం జలంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహనీయుల ఫొటోలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణాధికారి కార్యాలయంపై ఇన్‌ఛార్జి ఈఓ రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, ఆలయ ఉద్యోగులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంతోమంది ఉద్యమకారుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది ఉద్యమకారులు తమ ప్రాణాలను త్యాగం చేసుకున్నారని, వారి త్యాగాల తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అన్నారు . రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ సోమవారం జాతీయ జెండా ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువకులు , ఉద్యోగులతో పాటు వివిధ వర్గాల ప్రజలు ఉద్యమాలు చేశారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని కేవలం ఆర్థికపరంగా కాకుండా ఇతర అంశాల్లో సైతం నష్టపరిచారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రజల అవసరాలను బట్టి సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, ఆలయ కమిటీ చైర్మన్ ఎప్పుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, అప్పం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## కనెక్షన్ ఇవ్వకముందే విరిగిన విద్యుత్ స్తంభాలు

### -పట్టించుకోని విద్యుత్ అధికారులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :





వ్యవసాయ మోటార్లకు లోవోల్టేజి సమస్య ను పరిష్కరిం చేందుకు విద్యుత్ అధికారులు నియంత్రికను ఏర్పాటు చేయగా కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షానికి స్తంభాలు విరిగి పడ్డాయి .గొల్లపల్లి రెవెన్యూ శివారులోని రాపల్లి ఫీడర్ కు వెళ్ళే విద్యుత్ లోవోల్టేజి సమస్య వల్ల మోటార్లు చెడిపోతున్నాయని నూతన విద్యుత్ నియంత్రిక ను ఏర్పాటు చేయాలని రైతులు విజ్ఞప్తి మేరకు నెల రోజుల క్రితం విద్యుత్ అధికారులు నియంత్రిక ను ఏర్పాటు చేశారు. నియంత్రికను ఏర్పాటు చేసి నెల రోజులైనా కనెక్షన్ ఇవ్వక పోవటంతో గత పదిహేను రోజుల క్రితం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి స్తంభాలు విరిగి పడ్డాయి. వ్యవసాయ పనులు ప్రారంభ మవుతున్నా స్తంభాలు సరిచేయక పోవటం నియంత్రికకు కనెక్షన్ ఇవ్వక పోవటంతో అధికారులకు సమాచారం అందించిన పట్టించు కోవటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న వేల రైతులు ఇబ్బంది పడతారని తొందరగా స్తంభాలు ఏర్పాటు చేసి నియంత్రికకు కనెక్షన్ ఇచ్చి విద్యుత్ అందించాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంద ర్భంగా సోమవారం మండ లంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. తహశిల్దార్ కార్యాల యంలో ఇంచార్జి తహశిల్దార్ ఎర్ర అనిల్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరేష్ కుమార్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు.. ఈ కార్య క్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్, కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ మహేష్, సుమలత, స్వాతి రికార్డ్ అసిస్టెంట్ అనసూయ, ఆపరేటర్ కరుణాకర్, శ్రీధర్, వసతి గృహ సంక్షేమ అధికారి మహ్మద్ అఫ్సర్, ఎంపిడిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రాకేష్, సిబ్బంది శ్రీనివాస్, మల్లేష్ పోలీసు సిబ్బంది, ఎ ఎస్ఐ, కానిస్టేబుల్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తెలంగాణను అగ్ర స్థానంలో నిలిపేలా రైజింగ్

**-రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద**

**-ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





దేశంలోనే తెలంగాణను అగ్ర స్థానంలో నిలిపేలా తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ రూపకల్పన చేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ ౖచెర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ ౖచెర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా తన సందేశాన్ని తెలియజేశారు. మహాలక్షి ్మ పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 139 కోట్ల 40 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీపై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 17 వేల 856 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సీడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సీడీ సొమ్ము జమా చేశామని తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 74 కోట్ల 23 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,187 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద జిల్లాలో మహిళా సంఘాలచే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని, 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్‌లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. యాసంగి సీజన్ నుంచి పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపా యలకు పెంచి జిల్లాలో 1,21, 698 మంది రై తుల ఖాతాలో 88 కోట్ల 86 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమా చేశా మని తెలిపారు. మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్ట పోయిన 35 56 ఎకరాలకు 10 వేల చొప్పున పరి హారం జమ చేయ డం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్‌లో 50 వేల 108 మంది రైతుల వద్ద నుండి రూ.812 కోట్ల విలువ గల 3 లక్షల 51 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 2923 ఎకరాలలో సాగు చేస్తున్న 1104 మంది రైతులకు కోటి 85 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు. రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో గత సంవత్సరం 58 కోట్ల 43 లక్షలు, పెద్దపల్లి పట్టణంలో 10 కోట్ల విలువ గల అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు. చందంపల్లి!!రాంపల్లి వద్ద నిర్మించిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని, జిల్లాలో 24 వేల 285 మంది రోగులకు 57 కోట్ల 84 లక్షల రూపాయల విలువ గల శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించామని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి యూనిట్లు పంపిణీ చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టామని అన్నారు. గత ఏడాది 611 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 41 కోట్ల పెట్టుబడితో 53 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 3 కోట్ల రూపాయల సబ్సిడీతో 51 యూనిట్ లను మంజూరు చేశామని, టీ ప్రైడ్, టీ ఐడియా క్రింద 84 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 7 కోట్ల 68 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందని అన్నారు. అనంతరం జిల్లాలో రైతులకు వరి వంగడాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మహిళా కమిషన్ రాష్ట్ర సభ్యురాలు కటారి రేవతి రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ౖచెర్మన్ ఏ.అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ౖచెర్ పర్సన్ ఈర్ల స్వరూప, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డిసిపి కరుణాకర్, ఆర్డీఓ బి.గంగయ్య, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

# రాజన్న ఆలయాన్ని మూసివేయం

**- ఆలయ విస్తరణపై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**- రూ.76కోట్ల పనులకు టెండర్లు**

**- అత్యాధునిక వసతులతో 50 ఎకరాల్లో నూతన గోశాల**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:

అభివృద్ధి నేపథ్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను మూసివేయమని, దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేయవద్దని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, బీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్‌హౌస్‌లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, విటిడిఎ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులపై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పట్టణ వాసులకు, భక్తులకు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రూ.76కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి నేపథ్యంలో స్వామివారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులను చేపట్టనున్న దృష్ట్యా భక్తులకు బీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. బీమేశ్వరాలయంలో మౌలిక వసతులు, మొత్తం 8 పలు అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు తెలిపారు. రాజన్న ఆలయం సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు నిర్మించవద్దని, గతంలో జారీ చేసిన జీఎను 100 మీటర్లకు కుదించాలని చర్చించి, సదరు జీవో సవరణ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు.

## కోడెలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...

రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కోడెలను కలెక్టర్‌తో కలిసి పరిశీలించి, అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. కోడెలకు పచ్చి గడ్డి ఇవ్వాలని, నాణ్యమైన దాన పెట్టాలని, క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి, కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థపతి వల్లి నాయగన్, ఈవో వినోద్, ఈఈ రాజేష్, డిఈ రఘునందన్ తదితరులున్నారు.



# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ముందంజ

**-ప్రభుత్వ విప్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల దేశంలోనే ముందంజలో ఉన్నామని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష ్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ రెట్ ఆవరణలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు అడ్లూరు లక్ష ్మణ్ కుమార్ జాతీయ జెండా ఎగురవేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ జూన్, 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. ఎందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతోంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వ పడుతున్నాను. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ప్రణామాలు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారన్నారుతెలంగాణ రైజింగ్2047 కీలకాంశాలు ..తెలంగాణ రైజింగ్2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది అన్నారుఆడ బిడ్డలకు అండదండలు ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్షి ్మ తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్!!సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది భారతిని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. ఇందులో భాగంగా జిల్లాలోని బుగ్గారం మండలాన్ని పైలెట్ గా ఎంపిక చేసి ఆ మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. భూ సమస్యలున్న 865 మంది రైతుల నుండి ఆర్జీలు స్వీకరించి, భూ భారతి పోర్టల్ ద్వారా 199 అర్జీలను శాశ్వత పరిష్కారం చేయడం జరిగింది. మిగతా ధరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగంగా పూర్తి చేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4 లక్షల 50 వేల 369 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశాం. ధాన్యం విక్రయించిన 82 వేల 967 మంది రైతులకు 1,045 కోట్ల రూపాయలను నేరుగా రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది. మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 61 వేల 365 మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎస్పీ అశోక్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి, అదనపు కలెక్టర్ బిఎస్ లత, జిల్లా అధికారులు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్ దొంగతనం

**ముత్తారం, ప్రభాతవార్త.**

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్ దొంగతనం జరిగిన ఘటన ముత్తారం మండలం సర్వారం గ్రామంలో చోటు చేసుకుంది. ముత్తారం మండలం సర్వారం గ్రామంలో 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్‌ను గుర్తు తెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి దొంగతనం చేశారని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త:**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముత్తారం మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పెద్దపల్లి రోడ్డులో కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెపై జాతీయ జెండాను మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక రాష్ట్ర సాధన అమరవీరులను స్మరించుకున్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని, అన్ని దేశంలో నెంబర్ వన్‌గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరులను స్మరించుకున్నారు.

## వైద్య ఖర్చులకు 75వేల ఎల్ఓసి మంజూరు

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలోని ఓడేడుకు చెందిన కత్కూరి సుజాతకు 75వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె వైద్య ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. దీంతో 75వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకుడు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సుజాత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేశారు. వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వ పరంగా ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రికి ఈ సందర్భంగా సుజాత, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు వికసిత్ కృషి సంకల్ప అభియాన్

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం రైతు వేదిక, మచ్చుపేట, అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీలలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో వికసిత్ సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఖరీఫ్ సీజన్‌కు రైతులను వ్యవసాయ పరంగా సాంకేతిక సలహాలు, సూచనలు అందించడం కోసం ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి శాస్త్రవేత్తలు, ఐసిఎఆర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఉద్యానవన శాఖలు, ఇతర శాఖ అధికారులు పాల్గొనున్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకం, వాటి ఆవశ్యకత మొదలగు అంశాలపై అవగాహన ఉంటుందని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 02(ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం. తహశీల్దార్. పోలీస్ స్టేషన్ కార్యాలయాలతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న పది గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని అధికారులు ఆవిష్కరించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి సెక్టార్ 3 ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమనాటి జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు. అలాగే ప్రస్తుతం తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ యొక్క పాత్రపై దిశా నిర్దేశం చేశారు. సింగరేణి విద్యాసంస్థలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా తీర్చి దిద్దడమే కర్తవ్యంగా ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. తెలంగాణ అభివృద్ధిలో తమవంతు బాధ్యతగా ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్, హెడ్ మాస్టర్ సుందర్ రావు, పాఠశాల సెక్టార్ 2 పాఠశాల ఇన్‌ఛార్జి స్వర్ణలత తదితరులున్నారు.

## రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌ను జిఎం బి.వెంకటయ్య సోమవారం సందర్శించారు. ముందుగా ఎస్ఎల్‌బిసిలో సింగరేణి రెస్క్యూ బృందం చేపట్టిన సహాయక చర్యలలో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఎంతో రిస్క్‌తో కూడుకున్న కెనాల్ సహాయక చర్యల్లో వారి సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి రెస్క్యూ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చి రెస్క్యూ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.రాజేందర్ రెడిని జిఎం బి.వెంకటయ్య, రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి, బి గ్రేడ్ సభ్యులు శాలువాలతో సన్మానించి, పూలబొకే అందించారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెడెంట్ మాధవ రావ్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, రెస్క్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ కవిత చేతుల మీదుగా ఓదెల కవికి ఘన సన్మానం

**ఓదెల ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం హైదరాబాద్ తెలంగాణ సారాస్వత పరిషత్ హాల్లో కవి సమ్మేళనం నిర్వహించినారు. కవి సమ్మేళనం లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారులు బ్రాహ్మండ్లపల్లి రవీంద్రా చారి నా తెలంగాణ అనే కవిత వినిపించగా ఎమ్మెల్సీ కవిత శాలువా కప్పి, మెమోంటో తో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో నాలేశ్వరం శంకర్ సందర్భంగా మాట్లాడుతూ భాష పై ఉద్యమం తప్పదు పాలకులను నిలదీసే కవిత్వం రాయాలి కవులు. కవిత్వం ఒక నిప్పు కనిక అని అన్నారు. తెలంగాణ తల్లి రూపకర్త శిల్పి బి.వి.చారి, డాక్టర్ కొండల రాయుడు, 45 మంది యువకవులు, కవయిత్రులుపాల్గొన్నారు.

## అనుమతులు పొందని పాఠశాలలో అడ్మిషన్ తీసుకుంటే విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థం

**ఎబివిపి కరీంనగర్ విభాగ్ కన్వీనర్ కోడి అజయ్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా పెద్దపల్లి పట్టణం సురభికాలనీలో లక్ష్య ఇంటర్నేషనల్, ఐడియల్ అను రెండు పేర్లతో పాఠశాలను ఏర్పాటు చేశారని, వారిలో విద్యార్థులు అడ్మిషన్ తీసుకుంటే వారి భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుందని ఎబివిపి కరీంనగర్ విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ నుండి అనుమతులు పొందని పాఠశాలను ఇటీవల ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని, ఎమ్మెల్యే అనాలోచిత చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. కార్పొరేట్ పాఠశాలలను నిబంధనలు విరుద్ధంగా ప్రోత్సహిస్తూ, పేద మధ్యతరగతి విద్యార్థులను విద్యకి దూరం చేయడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు పొందని పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థుల భవిశ్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిఈఓ దృష్టికి తీసుకెళ్లగా తమనుండి ఆ పాఠశాలకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అజయ్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే విజయరమణారావు స్పందించి అనుమతులు లేని కారణంగా ప్రారంభించినదుకు పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అజయ్ హెచ్చరించారు.

## రెవెన్యూ సదస్సులు జూన్ 3 నుండి 12 వరకు సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ ధీరజ్ కుమార్**

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని రెవెన్యూ గ్రామాల వారీగా జూన్ 3 నుండి 12 వరకు రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తామని ఈ రెవెన్యూ సదస్సులను రెండు టీములుగా విభజించామని తహసిల్దార్ ధీరజ్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దుటకై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 భూభారతి నియమావళి అమలుపరచుటకై జూన్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అందులో భాగంగా ఓదెల మండలంలోని రెవెన్యూ గ్రామాల వారిగా జూన్ 3 నుండి 12 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని రైతుల భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని దరఖాస్తు ఫాములు అందుబాటులో ఉంటాయని కావున రైతులందరూ దరఖాస్తు తో పాటు సంబంధిత పత్రాలను జత చేసి అధికారులకు అందించాలని ఈ రెవెన్యూ సదస్సులను భూ సమస్యలు ఉన్న రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ధీరజ్ కుమార్ కోరారు .

## జిల్లా గ్రంథాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఎండి.గఫార్, గ్రంథాలయ సిబ్బంది యూనస్ ఖాద్రీ, సిహెచ్.స్వరూప, పాఠకులు, పాఠకురాల్లు, స్కూల్స్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

## నేటి నుండి భూభారతి చట్టం గ్రామసభలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 అమలు చేయడానికి జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో భూభారతి చట్టం గ్రామసభలు నేటి నుండి నిర్వహించనున్నట్లు మండల తహసిల్దార్ కిరణ్ కుమార్ తన ప్రకటనలో తెలిపారు. మండలంలోని శనివారంపేట గ్రామంలో 3వ తేదీ నేడు 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు, 4వ తేదీన పోతారం, తిరుమలాపూర్ గ్రామాలలో, 5వ తేదీన సూరంపేట, 6వ తేదీన కోనాపూర్, 9వ తేదీన రాంసాగర్, 10వ తేదీన చెప్యాల్, 11వ తేదీన నల్లగొండ, 12వ తేదీన తిప్పాయపల్లి, 13వ తేదీన గౌరాపూర్, 16వ తేదీన పూడూర్, 17వ తేదీన నమిలకొండ, 18వ తేదీన నాచుపల్లి, 19వ తేదీన కొండాపూర్, 20వ తేదీన కొడిమ్యాల మండల కేంద్రంలో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి సభలలో కొడిమ్యాల మండల ప్రజలు తమ యొక్క భూ సమస్యలు పట్టాదారు పాస్ పుస్తకం సవరణలు అనగా విరాసత్, కొనుగోలు చేసిన భూమి మార్పిడి పెండింగ్ మ్యుటేషన్, డిజిటల్ సంతకం, విస్తీర్ణ సవరణ తదితర సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకొని సమస్యల్ని పరిష్కరించుకోగలరని తహసీల్దార్ తెలిపారు. ఇట్టి గ్రామసభలలో తహసీల్దార్ కిరణ్ కుమార్, గిరిదవార్ కరుణాకర్, ఎస్జేఏ లు సాజిత్, గంగారం, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ మహేష్ లు సభ్యులుగా ఉంటారని తెలిపారు.

## పోలీస్ పతకాలను అందుకోనున్న చేస్తున్న జిల్లా పోలీసులు

**అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలు ఎంపిక అయన పోలీస్ సిబ్బంది నీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి ఆకాంక్షి ంచారు. ఉత్తమ సేవా పథకం. టిఆర్ఎస్ఐ । రామస్వామి (డి ఎ)డిస్టిక్ ఆర్మ్ రిజర్వ్ జగిత్యా. ఏఎస్ఐ శ్రీనివాస్ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్(ఎస్ బి) జగిత్యాల సేవా పథకం. ఎం డీ జమీల్ అహ్మద్, ఏ ఏ స్ ఐ మెట్ పల్లి పోలీస్ స్టేషన్ గిసుడ్6ని!!రసింహారెడ్డి, ఎ ఎస్ ఐమెట్ పల్లి ఎస్ బిక్షపతి, ఎ ఎస్ ఐ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఏం సత్తయ్య, ఏఎస్ఐ కోరుట్ల ఎస్.శ్రీనివాస్, ఏ ఆర్ ఎస్ ఐ డి ఆర్ ఏలో 9జగిత్యా.ఎం.మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్యాల . నాయక్, హెడ్ కానిస్టేబుల్ కథలాపూర్ డి.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ కథలాపూర్ జి.రవి, హెడ్ కానిస్టేబుల్ మల్యాల మహమ్మద్ ఇలియాస్ అహ్మద్, హెడ్ కానిస్టేబుల్ మేడిపల్లి ఎస్.నాగన్న, ఆ వాహెడ్ కానిస్టేబుల్ జగిత్యాల జి.మల్లారెడ్డి, ఏ ఆర్5హెడ్ కానిస్టేబుల్ డి అర్ ఈ జగిత్యాల కే రాజమౌళి, హెడ్ కానిస్టేబుల్ గొల్లపల్లి ఎస్.తనోబా, హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీంపట్నం బి. ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ మెట్ పల్లి

## తెలంగాణా ఏర్పాటులో బిజెపిదే ముఖ్యపాత్ర

**బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపిలో ముఖ్యపాత్ర అని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాల క్రితం ఏర్పడిన నూతన తెలంగాణాలో బిజెపి పెద్దన్న పాత్ర పోషించిందని అప్పటి బిజెపి పార్లమెంట్ ప్రతి పక్షనేత స్వర్గీయ సుష్మ స్వరాజ్ సేవలు మరువలేనివని తెలంగాణా ఏర్పాటులో కీలక పాత్ర పోషించి తెలంగాణా చిన్నమ్మగా తెలంగాణా ప్రజల మనసులో చిరస్మరణీయం అని కొనియాడారు. ఈకార్యక్రమలో పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా ఉపాధ్యక్షులు హనుమల్ల క్రిష్ణహరి, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంకెట దశరథ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యం, నియోజవర్గ నాయకులు కస్తూరి సత్యం, జిల్లా నాయకులు జున్ను రాజేందర్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబార్ కళావతి, జగిత్యాల మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు, పులి శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులు బైరి రాజేందర్, ముద్దం రాము, కట్ట మహేష్, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల ప్రభాకర్, ఇట్యాల రాము, మహిళా మోర్చా నాయకులు దురుశెట్టి మమత, మామిడాల కవిత, గడ్డల లక్ష్మి, మధురిమ, భానుప్రియ, మోనిక ,జున్ను సంతోష్ ,చిట్యాల రమేష్, సత్తిరెడ్డి ,మామిడాల రాజగోపాల్, దురిశెట్టి రమణ, గుండేటి గోపి, కందుకూరి నారాయణ... తదితరులు పాల్గొన్నారు..

## వెలమ విద్యార్థుల అభివృద్ధి కి కృషి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వెలమ విద్యార్థుల ఉన్నత చదువుల అభివృద్ధి కి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన వెలమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అత్యుత్తమ మార్కులు సాధించిన 51 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షుడు బండారి దివాకర్ రావు, కోశాధికారి: వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మనేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు :మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు ,యచమనేని అజయ్ రావు మహిళ కమిటీ సభ్యులు సరళ,హారిప్రియ,శ్రీలత విద్యకమిటి సభ్యులు వంగపల్లి వేణుమాధవ రావు,అయిల్నేని నరేందర్ రావు ,అల్లాల దామోదర్ రావు ,సలహామండలి సభ్యులు ఒడ్డినేని పురుషోత్తమ రావు ,ముప్పాల రాంచందర్ రావు,బోయినిపల్లి ఆనంద్ రావు,వైద్యులు రామకృష్ణ రావు తో పాటు వెలమ సంక్షేమ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన అధ్యక్షురాలు కరుణ**

**అధ్యక్షురాలు కరుణను సన్మానించిన ఆర్డీఓ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంజిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు.నూతనంగా ఎన్నికైన నూతన సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయం వద్ద టీఎన్జీఓ సంఘం, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగుల సమక్షంలో అరుణ జాతీయ జెండా ఎగురవేశారు. జగిత్యాల జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటుపడుతామని,రాష్ట్ర సంఘం ఏ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, నారాయణలు అన్నారు.జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే అధికారుల సహకారంతో పరిష్కారం కోసం కృషి చేస్తామనీ తెలిపారు.అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం లో జెండా కార్యక్రమానికి వెళ్లిన కరుణను ఆర్డీఓ మధుసూదన్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ఏం డీ. వకీల్,అరవింద్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు హరి అశోక్ కుమార్, ప్రకాష్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్,ట్రెజరర్ ఎం.డి.నసీరోద్దీన్,మరియమ్మ, కరుణ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల టీజీఎస్ఆర్టిసి బస్ డిపో ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల డిపో మేనేజర్ కే కల్పన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమం మరియు ఉత్తమంగా డిపో అభివృద్ధికి కృషి చేసిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన ఏం ఆఫ్ కవిత ఎస్ టి ఐ శ్రీనివాసు ఆఫీస్ సిబ్బంది భద్రతా సిబ్బంది డిపో సూపర్వైజర్లు డ్రైవర్లు కండక్టర్లు గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రెండు దపాల పరిపాలనలో రాష్ట్రం అప్పుల పాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టిఆర్ఎస్ రెండు తపాల పరిపాలనలో రాష్ట్రం అప్పుల పాలు కావడంతో పాటు తీవ్రంగా వెనుకబడిపోయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యకులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండా ఎగురవేసి, వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.అనంతరం మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.బీ ఆర్ ఎస్ రెండు దశలు అధికారం. చేపట్టినా ఆకాంక్షలు నెరవేర్చకపోవడం తో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిదేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది.మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ, మహిళా సాధికారికత కోసం ఉచిత వడ్డీ, సన్నరకాలకు రూ.500 బోనస్ అందిస్తున్నామన్నారు.బీ ఆర్ ఎస్ పాలనలో దశాబ్ద కాలంగా కలగా మారిన రేషన్ కార్డు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డు జారీ చేస్తున్నాం.గతంలో దొడ్డు రకం బియ్యం స్థానంలో సన్న రకాల బియ్యం అందజేస్తుండడంతో ప్రజలు పూర్తి గా సద్వినియోగం చేసుకుంటున్నారు ధరణి భూ సమస్యల సృష్టికి మూలం అయితే.. భూ భారతి భూ సమస్యల పరిష్కారానికి మార్గం.గ్రామాల్లో నే ఎక్కడిక్కడ సమస్యలు పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తుండడం తెలంగాణ రాష్ట్ర పట్టుదలకు నిదర్శనం.ధరణి లో పొరపాట్లు జరిగితే సవరించే అవకాశం లేదు..భూ భారతి లో సమస్యలు పరిష్కరించేలా సవరణ చేపట్టే అవకాశం తో పాటు రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తున్నాం.ఈ ఏడాది రబీ లో 4.60 లక్షల వరిధన్యం సేకరించినం.ఎస్ ఆర్ ఎస్ పి కాల్వలో కలుపు మొక్కలు, పూడిక చేరి చివరి పొలాలకు నీరు చేరక పోవడం తో విద్యుత్ వినియోగం పెరిగి భారంగా మారింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా కాలువల మరమత్ పనులు చేపట్టేలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ బండ శంకర్ శ్రీనివాస్ రెడ్డి రాజేందర్ నందయ్య కుర్షీద్ రాజేష్ స్వామి రెడ్డి గుండ మధు సదరు పాల్గొన్నారు

## పదవీ విరమణ ఎస్ఐకి సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన మారుతిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ కానిస్టేబుల్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదురుతూ ఎస్ఐ స్థాయికి మారుతి ఎదిగారని, గత 43 సంవత్సరాలు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన విశ్రాంత జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాఫీగా సాగాలని ఆకాంక్షించారు.

## బడి బాట

వేములవాడ, ప్రభాతవార్త.

ఎస్జీటియు తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం మూడవ రోజు వేములవాడ అర్బన్ మండలంలో సోమవారం జరిగింది. ఎంఇఓ బన్నాజీ ఈ సందర్భంగా జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. అయ్యోరుపల్లి, లక్ష్మీపూర్, వేములవాడ న్యూ అర్బన్ కాలనీ, బాలానగర్‌లలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించి, పిల్లలను బడిలో చేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బూరాజు రమణా రెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిప్రశాంతి, ఉపాధ్యాయ ఐక్య వేదిక కన్వీనర్ వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సదుపాయాలను వినియోగించుకొని నాణ్యమైన విద్యను పొందే హక్కు ప్రతీ విద్యార్థి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సుభాష్, కిషన్, కృష్ణ, ప్రేమలత, శోభారాణి, వెన్నెల, వాణి తదితరులున్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో టిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు జెండా ఎగురవేసి సంబురాలు జరిపారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పాల్గొని అమరులైన ఉద్యమకారులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## శ్రీభీమేశ్వర ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడలోని శ్రీభీమేశ్వర ఆలయాన్ని దేవాదాయ శాఖ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావ్ గురువారం సందర్శించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు నిత్య పూజలు, కోడె మొక్కుల చెల్లింపులు, ఇతర స్వామివారికి కైంకర్యాలు చెల్లించుకోవడం కోసం భక్తుల సౌకర్యాలు, ఏర్పాటు పనులను ఆలయ ఈవో కె.వినోద్‌తో కలిసి పరిశీలించారు. వారి వెంట ఈఈ రాజేష్, డిఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ జి.అశోక్, అనుబంధాలయ పర్యవేక్షకులు వి.వెంకట ప్రసాద్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## వెలమ విద్యార్థుల అభివృద్ధి కి కృషి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వెలమ విద్యార్థుల ఉన్నత చదువుల అభివృద్ధి కి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన వెలమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల కార్యక్రమం సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అత్యుత్తమ మార్కులు సాధించిన 51 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షుడు బండారి దివాకర్ రావు, కోశాధికారి: వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు :మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు ,యచమనేని అజయ్ రావు మహిళా కమిటీ సభ్యులు సరళ,హరిప్రియ,శ్రీలత విద్యకమిటి సభ్యులు వంగపల్లి వేణుమాధవ రావు,అయిల్నేని నరేందర్ రావు ,అల్లాల దామోదర్ రావు ,సలహామండలి సభ్యులు ఒడ్డనేని పురుషోత్తమ రావు ,ముప్పాల రాంచందర్ రావు,బోయినిపల్లి ఆనంద్ రావు,వైద్యులు రామకృష్ణ రావు తో పాటు వెలమ సంక్షేమ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

జెండా ఆవిష్కరించిన అధ్యక్షురాలు కరుణ

అధ్యక్షురాలు కరుణను సన్మానించిన ఆర్డీఓ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంజిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.నూతనంగా ఎన్నికైన నూతన సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో సోమవారం కార్యాలయం వద్ద టీఎన్జీఓ సంఘం, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగుల సమక్షంలో అరుణ జాతీయ జెండా ఎగురవేశారు. జగిత్యాల జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పాటుపడుతామని,రాష్ట్ర సంఘం ఏ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, నారాయణలు అన్నారు.జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే అధికారుల సహకారంతో పరిష్కారం కోసం కృషి చేస్తామనీ తెలిపారు.అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం లో జెండా కార్యక్రమానికి వెళ్లిన కరుణను ఆర్డీఓ మధుసూదన్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, ఎం డి. వకీల్,అరవింద్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు హరి అశోక్ కుమార్, ప్రకాష్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్,ట్రెజరర్ ఎం.డి.నసీరోద్దీన్,మరియమ్మ, కరుణ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు సన్ రైస్ తైక్వాండో అకాడెమీ ప్లేయర్స్

జగిత్యాల, ప్రభాతవార్త:




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ పట్టణంలోనీ ఆర్యవైశ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో జగిత్యాల పట్టణాని కి చెందిన సన్ రైస్ తైక్వాండో అకాడెమీ ప్లేయర్స్ 6 మంది పాల్గొని వరుసగా 3 గోల్డ్ మెడల్, 2 సిల్వర్ మెడల్ ,2 బ్రాంజ్ మెడల్స్ ను ప్లేయర్స్ వరుసగా బండి లాస్య ప్రియ, మహేష్ , సిరి లు గోల్డ్ మెడల్స్..కార్తీక్ ,విహా లు సిల్వర్ మెడల్స్, గండె సమర్థ రెండు బ్రాంజ్ మెడల్స్ ను సాధించారు.ఈ మెడల్స్ ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ కురువ శ్రీహరి చేతుల మీదుగా ప్లేయర్స్ కు అందించారు.అలాగే గోల్డ్ మెడల్ సాధించిన ప్లేయర్స్ జూన్ 23 న ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్ కి అర్హత సాధించినట్లు సన్ రైస్ తైక్వాండో అకాడెమీ కోచ్ జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ అయినటువంటి గండె సంతోష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముఠా శ్రీనివాస్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ మంచాల క్రిష్ణ అభినందించారు .జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల గంగారావు , మాస్టర్లు మణిదీప్ ,రాహుల్ లు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

– స్వామివారిని దర్శించుకున్న 60వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకుని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనదారులతో నిండిపోయింది. దాదాపు 60వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావ్ కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు కమిషనర్ దంపతులకు వేదోక్త ఆశీర్వచనం అందించగా, అనంతరం ఈవో కె.వినోద్ శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.

## వీర్నపల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలంలోని 17 గ్రామాలతో పాటు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు పెడతానపెల్లి చంద్రమోళిల ఆధ్వర్యంలో సోమవారం రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర గీతన్ని ఆలపించి జాతీయ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశలను ఆకాంక్షలను స్వరాష్ట్రాన్ని ఇచ్చి నెరవేర్చిందని ఎందరో అమరుల త్యాగఫలం ఈ రోజు మనం అనుభవిస్తున్న తెలంగాణ అని అన్నారు ఎందరో తెలంగాణ కోసం తమ ప్రాణాలను వదిలిన నెలకు సలాం చేస్తూ అమరులైన త్యాగధ నులను స్మరించుకుంటు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లక్ష్మన్,గుగులోతు హరిలాల్,లచ్చిరాం, భూక్యా మదన్ నాయక్, జోగుల కాంతయ్య, నక్క శ్రీనివాస్, దార్ల తిరుపతి, సామల్ల సతీష్,పని నర్సింగం,శివరామకృష్ణ, కన్నం దేవరాజు,దేశరాజు కుమార్, నందగిరి శ్రీనివాస్,గుమ్మడి రాజేశం, తుడుం రవీందర్ మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ముస్తాబాద్, ప్రభాతవామ్ముస్తాబాద్

మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ జెండా ఆవిష్కరించారు.

## వీర్నపల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మడేలేశ్వర దేవాలయ అభివృద్ధికి విరాళం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామంలో నిర్మిస్తున్న మడేలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి స్థానిక మాజీ సర్పంచ్ సోమవారం నగదు విరాళంగా అందించారు. మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూర్య నర్సింహా రెడ్డి రజక సహకార సంఘానికి 25వేల రూపాయలు నగదు అందజేశారు.రజక సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొని మడేలేశ్వర స్వామి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ రజక సహకార సంఘం అధ్యక్షులు మొగిలి చంద్రయ్య మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా తెలంగాణ అవతరణ దినం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



తెలంగాణ అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి సోమవారం జెండా ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి మరియు చాకలి అయిలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి శుభ దినం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఎంపిడిఓ

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని బావుసింగా నాయక్ తండా గ్రామ ప్రత్యేక అధికారి మండల ఎంపిడిఓ వాజీద్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల అభివృద్ధి అధికారి కార్యాలయంతో పాటు మండలంలో ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న బావుసింగ్ నాయక్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి ప్రత్యేక తెలంగాణ కోసం అమరులైన త్యాగధానులకు నివాళులు అర్పించడం జరిగింది గ్రామ కార్యదర్శి నీతూ, గ్రామ పెద్దలు, పారిశుధ్య కార్మికులు ప్రజలు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆది శ్రీనివాస్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను రాష్ట్ర ప్రభుత్వ విప్,. కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 4 కోట్ల ప్రజల చిరకాల స్వప్నం గుర్తించిన సోనియా గాంధీ స్వరాష్ట్ర కాంక్షను నెరవేస్తూ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల అరాచక పాలనకు ప్రజలు చరమ గీతం పాడారని 16 నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ప్రజా పాలనకు ప్రజలు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాటను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వంలో ఉన్న ఆ నలుగురు కాస్త ఇప్పుడు ఇద్దరు అయ్యారని పేర్కొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారము గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనుముల రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాప గారి వెంకట స్వామి గౌడ్ లతోపాటు పలు కార్యాలయాల లో జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ యువ నేత నవీన్ రెడ్డి బర్త్డే వేడుకలు.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ యువజన నాయకుడు కడారి నవీన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మండల బిఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి నిండు,నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి రాజకీయంగా మరింత ఎదగాలని బిఆర్ఎస్ నేతలు ఆకాంక్షి ంచారు.అనంతరం బర్త్డే విషెస్ తెలిపిన పార్టీ కుటుంబ సభ్యులకు నవీన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ ఫలితమే

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు తల్లి సోనియమ్మకు రుణపడి ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కృషి ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం,నాయకులు లింగాల భూపతి,మచ్చ శ్రీనివాస్,మునిగల రాజు,పెద్దూరు తిరుపతి,సత్తు శ్రీనివాసరెడ్డి,మోర రాజు,జూపల్లి రాజేశ్వరరావు,బైరి రమేష్,మోర లక్ష్మీ రాజం,సామల గణేష్,ఆసాని సత్యనారాయణ రెడ్డి,ముక్క వాసు,భరత్,తిరుపతి రెడ్డి,మహేందర్,సుద్దాల కర్ణాకర్,ఎద్ల తిరుపతి, చంద్రారెడ్డి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ సీనియర్ నేత ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరి వంటి యాదవ్ కు వారం క్రితం ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ప్రోటోకాల్ విష యంలో లాటిఛార్జ్ అయినా సందర్భంలో చేతి మనికట్టు ఫ్యాక్చర్ కావడం జరిగింది.ఫ్యాక్చర్ అయిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్,ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు లు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు,ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మోతె మహేష్,నాయకులు జవహర్ రెడ్డి,నవీన్ రావ్, అమర్ రావు,గుండు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండో విడత దోస్త్ అడ్మిషను

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూన్ 8 వరకు రెండో విడత దోస్త్ అడ్మిషన్లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. కొత్త కోర్సులో భాగంగా బి ఎఫ్ ఎస్ ఐ ( ఏ ఈ డి పి) బీకాం 60 సీట్లు మంజూరు చేయడమైనట్లు తెలిపారు. అదేవిధంగా బిఏ లో, హెచ్ ఈ పి, హెచ్ ఈ పి సి ఎ, బీకాం సి ఏ, బీఎస్సీ ఎంపీసీ, ఎంపీసీఎస్ (ఫిజికల్ సైన్స్) మరియు బీ. జెడ్. సి ,బి. జెడ్.సి. ఎస్. మొదలగు కోర్సులు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. దోస్త్ అడ్మిషన్లపై ఆన్లైన్ రిజిస్టర్ జూన్ 8 వరకు దరఖాస్తు చేసుకొని గంభీరావుపేట డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యతగా ఆప్షన్లను ఇవ్వాలని కోరారు. అడ్మిషన్ లో ఏదైనా సందేహాలు ఉంటే కళాశాల అధ్యాపక బృందానికి సంప్రదించవలసినదిగా తెలిపారు. ప్రతి విద్యార్థి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మంచినీటి కొరకు బోర్ మోటార్ ప్రారంభం

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మారుమూల గ్రామ ప్రజలకు మంచినీటి ని అందించాలన్న కృత నిశ్చయంతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తు చేపట్టిన త్రాగునీటి కార్యక్రమంలో భాగంగా మాగర్థన పల్లి గ్రామానికి మంచి నీటి సౌకర్యాన్ని కల్పించాలని గర్జన పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చగారి రాకేష్ గౌడ్ సిరిసిల్ల అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జీ కే కే మహేందర్ రెడ్డికి విన్నవించగా వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి అనుమతులు ఇవ్వడంతో గ్రామంలో రెండు బోర్లు వేయించి మోటర్ బిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా రాకేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని అన్నారు గ్రామాల్లో ప్రజలకు మంచినీటి నీటి కొరతతో పాటు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని విషయాలలో ప్రభుత్వం అండగా ఉంటుందాని రాకేష్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గజ్జెల ప్రశాంత్, ఇసంపల్లి నారాయణ, ఇసంపల్లి బాబు, బానోత్ ప్రవీణ్, న్యాత రాజశేఖర్, దండు బిక్షపతి, న్యాత నర్సయ్య, లంక నరేందర్, గుమ్మడి నర్సయ్య, గజ్జెల సతీష్,గుడిసె

## పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలి

**చందుర్తి, జూన్ 2: ప్రభాతవార్త:**

పాఠశాలలు ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను



అందజేయాలని చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. చందుర్తి మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 20252026 విద్యా సంవత్సరమునకు సంబంధించిన ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంఈఓ వినయ్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను వినూత్నమైన, సృజనాత్మక రీతిలో బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వంగ తిరుపతి ,గడప రఘుపతిరావు ,భార్గవి ,గుర్రం బాలకిషన్, చంద్రశేఖర్, భూక్య అమృతలాల్, బండ శంకర్ మధుసూదన్, భూక్య గణేష్, నేదురి సంజీవ్, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో సోమవారం ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ నూతన ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గా బైర తిరుపతి, ఉపాధ్యక్షులు కొమ్మ శేఖర్, క్యాషియర్ మారం నగేష్, ప్రధాన కార్యదర్శి గాండ్ల రాజు, కోశాధికారి చిప్ప అరుణ్, కార్యవర్గ సభ్యులు మారం అనిల్, మంద సంతోష్, బైర పరశురాం, తోట తిరుపతి, కొమ్మ మహేందర్, జంగం పరుశురాం, రవి లు ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఘనంగా మండలంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో , తెలంగాణ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘణంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో పురస్కరించుకుని మండల కేంద్రమైన లోని తహాశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, బిజెపి జాతీయ పార్టీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.

## జాతీయ జెండాపై ఇంత నిరక్ష్యమ్లా....

ప్రిన్సిపాల్ తీరుపై అధికారుల ఆగ్రహం..

**వాజేడు ప్రభాత వార్త:**

జాతీయ జెండాను సగర్వంగా గౌరవించాల్సిన అధికారులే నిరక్ష ్యంగా వ్యవహరించిన ఘటన వాజేడు మండల వ్యాప్తంగా తీవ్ర చర్చంశనియమైంది. జాతీయ పతాకాన్ని సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఎగురవేయాలనే నిబంధనకు నీళ్లు ఒదిలారు. విషయం పూర్వపరాలలోకి వెళితేతెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల వెంకటాపురం పేరు మీద వాజేడులో ఉన్న గురుకులం పాఠశాల యందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఘనంగా ఆవిష్కరించిన జాతీయ జెండాను సూర్యాస్తమయం మించిపోయిన జాతీయ జెండా కిందికి దింపకుండా నిరక్ష ్యంగా రాత్రి వరకు ఉంచడం పై పలువురు విద్యావంతులు గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల తీరుపై ముక్కున వేలేసుకుంటున్నారు. దీనికి కారకురాలైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని పలువురు జాతీయవాదులు కోరుతున్నారు. జాతీయ జెండా ఫ్లాగ్ కోడ్ 2002 చట్టం ప్రకారం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉంచాల్సిన జాతీయ జెండాను సూర్యాస్తమయం సమయం అయినా దింపకపోవడం ప్రిన్సిపాల్ నిరక్ష ్య ధోరణికి నిలువుటద్దంలా నిలుస్తోందని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి ఇటువంటి ఘటన పునరావత్వం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

### తెలంగాణ జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అంగడి బజార్లో, నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాట యోధుడు, జాతీయ ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి, మలి, దశ ఉద్యమ నాయకులు, ఆచార్య కొండా లక్ష ్మణ్ బాపూజీ గారి విగ్రహం వద్ద పద్మశాలి సేవా సంఘం నాయకులు కొండా లక్ష ్మణ్ బాపూజీ గారి విగ్రహానికి పూలమాల సమర్పించి, తెలంగాణ జాతిపితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. 97 సంవత్సరాల వయసులో మండుటెండలో తన వయసు ను సైతం లెక్కచేయకుండా, తెలంగాణ వ్యాప్తంగా బస్సుయాత్ర చేయడమే కాకుండా, దేశ రాజధాని ఢిల్లీలో ఎముకలు కొరికే చలిలో కూడా నిరాహార దీక్ష కొనసాగించిన నాయకుడు కొండ లక్ష ్మణ్ బాపూజీ అని పలువురు కొనియాడారు. ఆనాడు తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం తృనప్రాయంగా వదిలివేసిన ఘనత కొండ లక్ష ్మణ్ బాపూజి కే దక్కుతుందని, అలాంటి నిస్వార్థ, బీసీ నాయకుడిని తెలంగాణ జాతి పిత గా ప్రకటించి గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష ్మణ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ చిన్న గంగాధర్ (,జి ఆర్,) మాజి అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ప్రసంగించారు. ఈనాటి కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష ్మణ్, భోగ గంగాధర్ (జి. ఆర్ ) గాధాస్ రాజేందర్, కొక్కుల ప్రభాకర్, మానపురి మహేష్, కొప్పు సందీప్, చిలుక నరేష్, మంచాల జమున, సాంబారి కళావతి, ఆకుబత్తిని శ్రీనివాస్, ఎలిగేటి నర్సయ్య, సిరపురం మహేందర్, తవుటు రామచంద్రం, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చందుర్తి జూన్ 2 : ప్రభాతవార్త:**

చందుర్తి మండలం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపిడివో ప్రదీప్ కుమార్, ఎస్సై అంజయ్య. సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పోన్నాల శ్రీనివాసరావు, ఏపీఎం రజిత, మాజి. జడ్పిటిసి సభ్యుడు నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య నాయకులు చిలుక పెంటయ్య, మరాఠి మల్లీక్, దుమ్మ అంజయ్య, బత్తుల కమలాకర్, మ్యాకల గణేష్, బోజ్జ మల్లేశం, ధర్మపురి శ్రీనివాస్, మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, పోంచేట్టి రాఖేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేశారు.

## తెలంగాణ అమర వీరుల త్యాగాలే తెలంగాణా

**మంగపేట జూన్2, ప్రభాత వార్త :**

మంగపేట మండలంలోకమలాపురం గ్రామంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష ్మణ్ బాబు , ములుగు నియోజకవర్గం ఇంచార్జ్, మాజి జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మంగపేట మండలం అధ్యక్షులు కుడుముల లక్ష్మి ్మ నారాయణ ఆదేశాల మేరకు కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కమలాపురం గ్రామం లోని అమరవీరుల స్తూపం వద్ద పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, ఉద్యమకారులు పప్పు వెంకట్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ జెండాను ఆవిష్కరించారు

## దేవాదాయ ధర్మాదాయ కమిషనర్‌ను సన్మానించిన రాజన్న ఆలయ ఉద్యోగులు యూనియన్

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దర్శనానికి సోమవారం వచ్చిన దేవాదాయ ధర్మదాయ కమిషనర్ ఎస్.వెంకట్రావును ఆలయ ఉద్యోగులు యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావ్‌ను యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.వంశీమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయంలోని స్థితిగతులు, పని భారం దృష్ట్యా తీసుకోవాల్సిన పలు అంశాలపై సమగ్ర నివేదిక తయారు చేసి వినతి అందజేశారు.

## అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో అమరవీరుల పార్క్ లో అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి అనంతరం జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ 294 స్వయం శక్తి సంఘాలకు 30 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా కు 4 కోట్ల 40 లక్షల రుణాలు అందజేశారు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పోలాస ఆద్వర్యం లో రైతులకు విత్తనాలు అందజేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత అర్ డి వో మధుసూదన్, డిఎస్పీ రఘు చందర్ కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష ్మణ్, గిరి నాగభూషణం ,జిల్లా అధికారులు ,మాజీ ప్రజాప్రతినిధులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## ఐటిఐలో.. 2025-26కు దరఖాస్తుల ఆహ్వానం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్ర ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ విద్యాశాఖ నిబంధనలకు లోబడి 2025-26 విద్యాసంవత్సరానికి గాను కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని జీఎస్ఆర్ ఐటిఐలో ఎన్‌సివిటి ప్రాటెన్ కింద వివిధ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం పొందడానికి జీఎస్ఆర్ ఐటిఐ అడ్మిషన్లకై అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా 100 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని జీఎస్ఆర్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ముప్పే వీరరాజు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ దరఖాస్తులు చేసుకోవడానికి 02.06.2025 నుండి 21.06.2025 వరకు అర్హులైన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ వీరరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## వేద మంత్రోశ్చరణల మధ్య ధ్వజస్తంభ శిఖర యంత్ర విగ్రహ ప్రతిష్ట..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో నిత్యం ఏదో ఒక చోట దైవ కార్యక్రమాలు సంవత్సరం పొడవున జరుగుతూనే ఉంటాయి. అలాంటిదే హుజూరాబాద్ మండల పరిధిలోని వెంకట్రావ్‌పల్లి గ్రామంలో సోమవారం గ్రామస్తుల సహకారంతో అందరు ముందుకు వచ్చి, గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పునర్జీవన కార్యక్రమాలు



చేపట్టి, పవిత్ర సోమవారం కావడంతో ధ్వజస్తంభ శిఖర యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య శాస్త్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పిసిసి సభ్యులు వత్తి కృష్ణారెడ్డి స్వగ్రామం కావడంతో అందరి సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హాజరైయ్యారు. ఆలయానికి చేరుకుని రామలింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంజనేయస్వామి, సీతారామ చంద్రస్వామి, శివాలయం లేని గ్రామాలు దాదాపుగా ఉండవని, తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక భూమిగా విరాజిల్లుతుందని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, మండల అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్య, సుంకరి రమేష్‌తో పాటు మాజీ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు, వందలాది మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన ఏసిపి మాధవి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని బిజిగిర్ షరీఫ్ దర్గాను సోమవారం హుజూరాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్ లు సందర్శించారు. జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల 7వ తేది శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్ దర్గాను సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు గురించి కమిటీకి పలు సలహాలు, సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజూరాబాద్ ఏసిపి మాధవి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటి ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటి కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటి కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటి సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, దర్గా కమిటి సభ్యులు మొహమ్మద్ అబ్బాస్, ఇమ్రాన్, ఇర్ఫాన్, సమీర్, అక్రమ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 3 నుండి 20 వరకు గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

### -- జమ్మికుంట తహశీల్దార్ వెంకట్ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఈనెల 3 నుండి 20వ తేది వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు జమ్మికుంట మండల తహశీల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు. 3న మండలంలోని విలాసాగర్ గ్రామంలో గల గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటల నుండి 4 గంటల వరకు రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. అదే విధంగా 4,5 తేదీల్లో తనుగుల రైతు వేదికలో, 6న ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, 9,10 తేదీల్లో వావిలాల రైతు వేదికలో, 11న బిజిగిరి షరీఫ్ రైతు వేదికలో, 13న సైదాబాద్ గ్రామపంచాయతీలో 16,17న కోరపల్లి గ్రామపంచాయతీలో, 18న మడిపల్లి రైతు వేదికలో, 19,20 వ తేదిన ఆబాది జమ్మికుంట రైతు వేదికలో ఉదయం 10 గంటల నుండి 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ వెంకటరెడ్డి తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు

### -- తహశీల్దార్ కనకయ్య

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: గ్రామాలలో ఉన్న ప్రజల వివిధ భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవడానికి, వాటిపై అవగాహన కల్పించడానికి ఈనెల 3 నుండి 20వ తేది వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు హుజూరాబాద్ మండల రెవెన్యూ అధికారి కే. కనుకయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమకు సంబంధించిన ఎలాంటి భూమి సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో



దరఖాస్తులు ఇవ్వాలని అన్నారు. ప్రజలిచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15లోగా సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని ప్రజలు రెవిన్యూ సదస్సులో తమ తమ సమస్యలను గ్రామాల వారీగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గ్రామపంచాయతీలో అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రెవిన్యూ సదస్సు ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు గ్రామపంచాయతి ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మూడవ తేది మంగళవారం రోజు ధర్మరాజు పల్లిలో, 4వ తేది బుధవారం కనుకులగిద్దెలో, ఐదవ తేది గురువారం రోజు జూపాక లో, ఆరవ తేది శుక్రవారం రోజు కాట్రపల్లిలో, 9వ తేది సోమవారం రోజు కందుగుల గ్రామంలో, పదవ తేది మంగళవారం రోజు పోతిరెడ్డి పేట గ్రామంలో, 11వ తేది బుధవారం రోజు సిర్సపల్లి గ్రామంలో, 12వ తేది గురువారం రోజు సింగాపూర్ గ్రామంలో, 13వ తేది శుక్రవారం రోజు తుమ్మనపల్లి గ్రామంలో, 16వ తేది సోమవారం రోజు బోర్నపల్లిలో, 17, 18 వ తేదిలలో చెల్పూర్ గ్రామంలో, 19, 20వ తేదిలలో హుజూరాబాద్ లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఆయన తెలిపారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ కార్యాలయంలో ఎం. శ్రీధర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి, విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ శోభారాణి, ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు వరుణ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తోట తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎక్కెటి రఘుపాల్ రెడ్డి, బిజెపి పార్టీ అధ్వర్యంలో మండల అధ్యక్షుడు బత్తిని నరేష్, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ట్రాన్స్ కో లో ఏఈ సురేష్వర్, ఐకెపిలో ఏపిఎం కొమురయ్య, గ్రామ పంచాయితీల్లో



పంచాయితీ కార్యదర్శులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపీవో సురేందర్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిన్నాల ఐలయ్య, సాహెబ్ హుస్సేన్ తో పాటు కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారంగా గ్యాలంట్రీ అవార్డు అందుకున్న ఎస్ఐ కృష్ణ ప్రసాద్ గౌడ్

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు ఉత్తమ సేవా పురస్కారంగా గ్యాలంట్రీ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన గుర్రం సుదర్శన్ గౌడ్ భాగ్యలక్ష్మి పుణ్య దంపతుల ద్వితీయ తనయుడు. గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ పోలీస్ కావాలనే మక్కువతో ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించానని పేర్కొన్నారు. ఉత్తమ సేవ పురస్కారం లభించడం పట్ల ఆయన స్వగ్రామం అంబాల ప్రజలు, ఆయన విధులు నిర్వహించిన మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కమలాపూర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం కమలాపూర్ మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో బాబు, తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ సురేష్, పోలీస్ స్టేషన్ లో సిఐ హరికృష్ణ, మండల విద్యాశాఖ



కార్యాలయం నందు ఎంఈఓ కె. శ్రీధర్ తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు స్వప్న ప్రియ, శ్రీనివాస్, మినీ రెడ్డి జెండా ఎగరవేశారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అధ్యక్షతన పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించి తెలంగాణ సాధన కోసం పోరాడిన అప్పటి పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, క్రియాశీలక పాత్రను తెలంగాణ ప్రజల పట్ల అభిమానంతో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఉదార స్వభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శోభారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సమ్మయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్ లు, సిఆర్పి లు సుభాష్, నాగేంద్ర, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, రాజిరెడ్డి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, పుల్లూరి శ్రీనివాసరావు, పోడేటి బిక్షపతి, రామచంద్రం, విష్ణుదాసు వంశీధర్ రావు, చంద్రశేఖర్, గూడూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మండల తహశీల్దార్ తహశీల్దార్ వెంకట రెడ్డి, కార్యాలయంలో, జమ్మికుంట పిఏసిఎస్ లో సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కే. భీమేష్, పోలీస్ స్టేషన్ లో సిఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి, అన్ని గ్రామాల గ్రామపంచాయతీలలో పంచాయతి కార్యదర్శులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## అంబాలలో రోడ్ల ఆక్రమణపై ఎమ్మార్వో, ఆర్డీవోకి వినతి పత్రం

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు గ్రామం నుండి వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్లను జేరిపోతుల సారయ్య, కుక్కల మల్లయ్య, మరికొందరు ఆక్రమించి ఇళ్ల కాంపౌండ్ వాల్స్ కడుతున్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్లు, ఆక్రమించిన స్థలం ప్రభుత్వ భూమి అయినప్పటికి ఎలాంటి పట్టాలు లేదా అనుమతులు లేకుండా ఆక్రమణలు జరుగుతున్నాయి. ఈ ఆక్రమణల వల్ల 500 ఎకరాల వ్యవసాయ భూములు, గుట్ట, చెరువు, పురాతన శ్రీరామలక్ష్మణ గుడి, ముస్లింలు పోయే దర్గా, పొలాలు దున్నే ట్రాక్టర్లు, వరికోత మిషన్లు, గడ్డి ట్రాక్టర్లు, పశువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో 70 మంది రైతులు కమలాపూర్ తహశీల్దార్ కి అప్లికేషన్ పెట్టడం ద్వారా కొన్ని రోజులు అక్రమ నిర్మాణాలు ఆగినాయి, కానీ ఇప్పుడు మళ్లీ రోడ్లు ఆక్రమణకు గురవుతున్నాయి. ప్రస్తుతం రోడ్డు కేవలం 24 అడుగులకు తగ్గింది. రెండు వైపులా సైడ్ కాల్వలు పోగా 14 అడుగుల రోడ్డు మాత్రమే మిగిలింది. కావున అక్రమంగా రోడ్లను ఆక్రమించి కట్టుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, గ్రామ రైతులు, ప్రజలు పోయే రోడ్లను కాపాడాలని కోరుతూ రైతులు, కమలాపూర్ మండల తహశీల్దార్, ఆర్డీవోకి సోమవారం వినతి పత్రం సమర్పించారు.